
ప్రజాశక్తి
మంగళవారం 3 అక్టోబర్ 2023
8 పేజీలు


విశాఖపట్నం


అనకాపల్లి

ఉక్కుపై తీరు మారని కేంద్రం

◆ స్టీల్‌ప్లాంట్ మనుగడకు మళ్లీ గండం
◆ రా మెటీరియల్ కొరత, రూ.వందల కోట్ల ఉత్పత్తిపై ప్రభావం



ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్రంలోని బిజెపి విధానం మారడం లేదు. సుమారు 963 రోజులుగా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతున్నా మోడీ సర్కారు తన దుర్నీతిని ప్రదర్శిస్తూనే ఉంది. మొన్నటి వరకూ అదానీ గంగవరం పోర్టు నుంచి రావాల్సిన కోకింగ్ కోల్‌ను అడ్డుకునేలా కేంద్రం వ్యూహం పన్నిన విషయం తెలిసిందే. తర్వాత ఎన్‌ఎండిసి రూపంలో రా మెటీరియల్ సరఫరా కాకుండా ఇబ్బంది పెట్టింది. తాజాగా వర్షాల కారణంగా కెకె లైన్‌లో కొండ చరియలు విరిగిపడ్డ మూలంగా వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సరిగ్గా ఐరన్ ఓర్ సరఫరా కావడం లేదు. రెండు రోజులకు సరిపడా ఐరన్ ఓర్ మాత్రమే సోమవారం నాటికి ప్లాంట్‌లో ఉంది. డబ్బులు ఉన్నా ఐరన్ ఓర్ కొనుక్కోలేని పరిస్థితి నెలకొంది. టాటా ఇంటర్నేషనల్ సంస్థ ఇచ్చిన రూ.830 కోట్లతో కోకింగ్ కోల్ కొనే సమస్య ఒక కొలిక్కి వచ్చినప్పటికీ ప్రస్తుతం ఐరన్ ఓర్ రూపంలో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. మూడో బ్లాస్ట్ ఫర్నేస్ జులై, ఆగస్టు అంటూ దాటేసుకుంటూ యాజమాన్యం వచ్చింది. అక్టోబర్ వచ్చినా నడపకుండా ఆటంకాలు సృష్టిస్తూ వస్తున్నారు. రెండో ఫర్నేస్ డౌన్ చేసే పరిస్థితి తాజాగా వచ్చేసింది. ఈ ఫర్నేస్ డౌన్ అయిపోతే రోజుకు రూ.20 కోట్లు చొప్పున వారానికి రూ.140 కోట్లు నష్టపోయే ప్రమాదం ఉందని సిఐటియు ఆందోళన చెందుతోంది. కెకెలైన్‌లో ఐరన్ ఓర్ ఇబ్బంది ఏర్పడినందున స్థానిక మార్కెట్‌లో రా మెటీరియల్ కొనుగోలు చేసి ఉత్పత్తిని నిరాటంకంగా సాగించాలని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు), కార్మికులు యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నారు.

ఉక్కు మంత్రిత్వ శాఖ చొరవ చేయాల్సి ఉన్నా...

ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ చొరవ చేసి డోర్నమలై నుంచి సరఫరా చేసేలా కృషి చేయాలన్న డిమాండ్ కార్మికుల నుంచి వినిపిస్తోంది. ఏడున్నర మిలియన్ టన్నుల యంత్రాలు, 1400 మంది పర్మినెంట్ ఉద్యోగులు, 1600 మంది కాంట్రాక్ట్ కార్మికులు నిత్యం ఉత్పత్తి చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నా కేంద్రం రా మెటీరియల్‌ను అందించకుండా ప్లాంట్‌ను కష్టాలు పాల్జేసేలాగ విధానం తీసుకోవడంపై కార్మికులు కన్నెర్ర చేస్తున్నారు.

ఉత్తరాంధ్ర జీవనాడిని దెబ్బతీసే కుట్రలు మానాలి : అయోధ్యరామ్

తీర ప్రాంతంలో దేశంలో నెలకొల్పబడిన ఏకైక స్టీల్‌ప్లాంట్ విశాఖలో ఉండడం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని, దీన్ని దెబ్బ తీసే చర్యలను కేంద్రంలోని బిజెపి సర్కారు మానుకోవాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో - కన్వీనర్ జె.అయోధ్య రామ్ అన్నారు. ఉత్పత్తిని నిలుపుదల చేసే ఏ చర్యలనూ కార్మికులు అంగీకరించరని స్పష్టం చేశారు.


శిలాఫలకం ఆవిష్కరణలో మంత్రి రజని, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు

వైద్య రంగంలో సరికొత్త మార్పులు

◆ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని
◆ శొంఠ్యాంలో ఆయుర్వేదిక్ లేబొరేటరీ ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆనందపురం

పేదవారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. సోమవారం ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామంలో రూ.6.67 కోట్లతో ఆయుర్వేదిక్ వైద్యశాల లేబొరేటరీ ఏర్పాటుకు సోమవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవానికి ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా ఇంటి వద్దకే మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 15 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయుర్వేదిక్ వైద్యంతో సైడ్ ఎఫెక్టులు ఉండవన్నారు. ఈ క్రమంలోనే ఆయుర్వేదిక్ మెడిసిన్‌ను ప్రోత్సహిస్తూ శొంఠ్యాంలో లేబొరేటరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఆయుర్వేదిక్ మెడిసిన్ అంతా ఇక్కడి నుంచే పరీక్షించి పంపబడుతుందన్నారు. ఈ వైద్యశాల రావడంతో సుమారు 150 మంది స్థానికులకు ఉద్యోగావకాశాలు దక్కుతాయన్నారు. కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున, డిఎం అండ్ హెచ్ఒ జగదీశ్వరరావు, ఇఇఎపిఎస్ఐ ఎండిసి నాయుడు, ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్ శేఖర్, మిగతా 2లో..

మాజీ మంత్రి బండారు అరెస్టు

▶ వార్త మెయిన్‌లో..

దళితునిపై థర్డ్ డిగ్రీ - పోలీసుల సస్పెన్షన్

▶ వార్త మెయిన్‌లో..

గిట్టుబాటు ధర కోసం ఐక్య ఉద్యమం

▶ వార్త 5లో..


గాంధీ విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న విశాఖ కలెక్టర్ మల్లికార్జున

ఘనంగా గాంధీ జయంతి

వాడవాడలా బాపూజీకి జన నివాళి వార్త 7లో..

ఇక్కడ చావు తప్ప బతుకు లేదు

◆ రాత్రుల్లో 'ఏషియన్ పెయింట్స్' వాసన ◆ భరించలేకపోతున్న స్థానికులు
◆ కలుషిత తాగునీటితో ఇక్కట్లు ◆ చినపూడి వాసుల కష్టాలు వర్ణనాతీతం
◆ వేరొక చోటుకు తరలించాలని డిమాండ్

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలోని చినపూడి వాసులను కష్టాలు చుట్టుముట్టాయి. పరిశ్రమలొస్తే తమ పిల్లలకు ఉద్యోగాలొస్తాయని ఆశపడి భూములిచ్చిన గ్రామాల్లో ఈ ఊరు ఒకటి. సెజ్‌లో భూములు కోల్పోయిన రైతులు వ్యవసాయ కూలీలుగా మారగా, విద్యార్హతలు కలిగిన యువత పరిశ్రమల్లో ఉద్యోగాలు లభించక ఉపాధిని వెతుక్కుంటున్నారు. పరిశ్రమల మధ్యనున్న ఈ గ్రామం ఇప్పుడు కాలుష్య సమస్యతో సతమతమవుతోంది. రాత్రుల్లో ఏషియన్ పెయింట్స్ పరిశ్రమ, సమీపంలోని ఇటిపి నుంచి వస్తున్న వాసన భరించలేక తలుపులు మూసుకొని నిద్రపోవాల్సిన పరిస్థితి గ్రామ ప్రజలకు దాపురించింది. కరెంట్ పోతే ఉక్కబోతతో ఇంట్లో మగ్గిపోతున్నాం తప్ప గాలి కోసం రాత్రిపూట బయటకు రాలేకపోతున్నామని గ్రామస్తులు 'ప్రజాశక్తి' ఎదుట వాపోయారు.

అచ్యుతాపురం మండలం పూడి పంచాయతీ పరిధిలోని చినపూడిలో 46 కుటుంబాలున్నాయి. దాదాపు 250 ఎకరాల భూమి సెజ్‌లో పోయినట్లు రైతు లాలం అప్పారావు తెలిపాడు. ఇపుడు వీరికి పెద్దగా భూములు లేకపోవడంతో కూలి పనులకు వెళ్తున్నారు. ఏషియన్ పెయింట్స్ కంపెనీ, ఇటిపి నుంచి రాత్రిపూట వస్తున్న వాసన భరించలేక చినపూడిని తరలించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.


కాలుష్యం బారిన పడిన చినపూడి గ్రామం

గ్రామంలోని రక్షిత మంచినీటి పథకం నిరుపయోగంగా మారింది. పరిశ్రమ వచ్చాక నీరు కలుషితమవడంతో బట్టలు ఉతకడానికి, స్నానాలకు మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఇక్కడ చావు తప్ప బతుకు లేదు

తప్ప తాగడానికి నీరు పనికి రాకుండా పోయిందని మహిళలు తెలిపారు. ఏషియన్ కంపెనీ ఏర్పాటుచేసిన ఆర్‌ఒ ప్లాంట్ నీరు కూడా సరిగాలేక రోజుకు రూ.20 చొప్పున 20 లీటర్ల నీళ్ల టిన్ కొనుక్కొని తాగుతున్నామని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు ఆర్ కార్డులు, వృద్ధులకు గేదెలు, యువతకు ఉద్యోగాలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా అమలుచేయలేదు. కళాసీ పనులు తప్ప విద్యార్హతలు కలిగిన యువతకు పరిశ్రమల్లో ఉద్యోగాలు లభించడంలేదు. పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలన్న ప్రభుత్వం జిఒ అమలు కావడం లేదు. చినపూడిలో ఐటిఐ పూర్తిచేసిన వారు 15 మంది, బిటెక్ అయినవారు ఐదుగురు, పాలిటెక్నిక్ పూర్తయినవారు ముగ్గురు వున్నారు. వీరిలో ఏ ఒక్కరికీ ఏషియన్ పెయింట్స్ కంపెనీలో ఉద్యోగం ఇవ్వలేదు. ఆ కంపెనీ కాలుష్యంతో గ్రామస్తులు బాధపడుతున్నారు. కుళాయి నీరు వేడిచేస్తే అడుగు భాగంలో నీరు సున్నంలా తయారవుతోంది. నల్లటి ధూళి పొరలా ఏర్పడుతోందని పలువురు తెలిపారు. ఇక్కడవుంటే చావు తప్ప బతుకులేదని, నీరసాలొస్తున్నాయని, ఊరు మొత్తాన్నీ తరలిస్తే వెళ్లిపోతామని గ్రామస్తులు అంటున్నారు.

చినపూడిని తరలించాలి



చినపూడిని తరలిస్తామన్న హామీని వెంటనే అమలుచేయాలి. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించి, పరిశ్రమల మధ్య కాలుష్యంతో బాధపడుతున్న చినపూడిని తరలించాలి. విద్యార్హతలు కలిగిన యువతకు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించాలి. గ్రామాన్ని తరలించే వరకు రక్షిత మంచినీరు ఉచితంగా సరఫరా చేయాలి. కాలుష్య నియంత్రణ చర్యలు పాటించని ఏషియన్ పెయింట్స్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. జిఒ ప్రకారం స్థానికులకు పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలి.

ఆర్.రాము, సిపిఎం మండల కన్వీనర్, అచ్యుతాపురం

వాసన భరించలేకపోతున్నాం



పరిశ్రమలు రాకముందు తాగడానికి ఏలోటూ వుండేదికాదు. ఇప్పుడు తాగడానికి నీరు పనికిరాదు. ఏషియన్ పెయింట్స్ కంపెనీ పెట్టిన ఆర్‌ఒ ప్లాంట్ నీరు బాగోలేక రోజుకు రూ.20 చొప్పున 20 లీటర్ల టిన్ నీరు కొనుక్కొని తాగుతున్నాం. రాత్రుల్లో కంపెనీ నుంచి వస్తున్న వాసన భరించలేక తలుపులు వేసుకొని నిద్రపోతున్నాం. కంపెనీల వాసనతలో ఊర్లో వుండలేం. ఊరుతీస్తే వెళ్లిపోతాం.

లాలం కృష్ణమ్మ, చినపూడి

అర్హతలున్నా ఉద్యోగాలివ్వలేదు



ఐటిఐ ఫిట్టర్ చేశాను. కంప్యూటర్ సైన్సు పూర్తిచేశాను. ఉద్యోగం కోసం దరఖాస్తు చేసినా ఇవ్వలేదు. ఉత్పత్తుల మార్కెటింగ్ చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. ఊర్లో ఐటిఐ పూర్తిచేసిన వారు 15 మంది, బిటెక్ అయిన వారు ఐదుగురు, పాలిటెక్నిక్ పూర్తయినవారు ముగ్గురు వున్నారు. ఏషియన్ పెయింట్స్ కంపెనీలో ఏ ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వలేదు. వేర్వేరు కంపెనీల్లో విద్యార్హతలతో సంబంధంలేని పనులు చేసుకొని బతుకుతున్నాం.

లాలం గోపి, చినపూడి

వైద్య రంగంలో సరికొత్త మార్పులు

ఆర్‌డిఒ భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపిడిఒ అడప లవరాజు, వైసిపి మండల అధ్యక్షులు బంక సత్యం, జెడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, నాయకులు మజ్జి వెంకట్రావు, ఇల్లాపు వెంకట జగన్, రౌతు శ్రీను, లంక రాంబాబు,కోరాడ వెంకటరమణారావు, సచివాలయం కన్వీనర్లు కోరాడ వెంకటరమణ, చెల్లారావు నాగమణి, ఎంపిటిసి పల్లా దుర్గ పాల్గొన్నారు.

కొండలపై విత్తన బంతులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి, తూర్పు నౌకాదళ కమాండ్‌లు సంయుక్తంగా గాంధీ జయంతి సందర్భంగా విత్తన బంతులను నాలుగు హెలికాప్టర్ల ద్వారా సోమవారం కొండలపై వెదజల్లారు. తూర్పు నౌకాదళ కమాండ్ ఐఎన్ఎస్ డేగలో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో మేయర్ జి.హరి వెంకట కుమారి, చీఫ్ స్టాఫ్ ఆఫీసర్ ఆపరేషన్స్ రియర్ అడ్మిరల్ మనీష్ శర్మ, ఐఎన్ఎస్ డేగా కమాండింగ్ ఆఫీసర్ దిలీప్ సింగ్ పాల్గొన్నారు. అనంతరం వారు నాలుగు హెలికాప్టర్ల ద్వారా విశాఖపట్నంలోని పావురాలకొండ, కాపులుప్పాడ, సింహాచలం, పొర్లుపాలెం కొండ, వెదుళ్లనరవ కొండ, యారాడ సహా పలు ప్రాంతాల్లో ఏరియల్ సీడింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా నగర మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ మన దేశీయ విత్తన సంపత్తిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. చిరు ధాన్యాలు, పప్పు ధాన్యాలు, నవ్వారా, రత్నచోడి, బ్లాక్ రైస్, చిట్టి ముత్యాలు విత్తనాలు సేకరించి విత్తన బంతులు తయారు చేయించామన్నారు. ఇవి భవిష్యత్తు తరాల కోసం ఉద్దేశించినవని తెలిపారు. మనీష్ శర్మ మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున పర్యావరణాన్ని రక్షించే కార్యక్రమాన్ని చేపట్టడం ఆయనకు ఇచ్చే గొప్ప నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీధర్, జివిఎంసి అదనపు కమిషనర్ శ్రీనివాస్, సిఎంఒహెచ్ నరేష్, హార్టికల్చర్ అధికారి ధామోదర్, గ్రీన్ క్లైమేట్ టీమ్ ప్రతినిధి జెవి.రత్నం పాల్గొన్నారు.



ఏరియల్ సీడింగ్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న మేయర్ హరి వెంకట కుమారి

ఏక మత ఆధిపత్యానికి బిజెపి కుట్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్: దేశంలో ఏక మత ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.సత్యనారాయణమూర్తి ఆరోపించారు. సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ శాంతియుత పోరాట స్ఫూర్తితో మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. నీతి నిజాయితీలకు మారుపేరైన లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కూడా నేడేనని, ఆయన విధానాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జివిఎంసి ఫ్లోర్‌లీడర్, ఎజె స్టాలిన్, జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, కార్యవర్గ సభ్యులు ఎ.విమల, కె. సత్యాంజనేయ, జి.ఎస్.జె అచ్యుతరావు, ఎస్‌కె రెహమాన్, జి.రాంబాబు, పి.చంద్రశేఖర్, సిఎన్ క్షేత్రపాల్, ఎండి బేగం, ఎ. దేముడుమ్మ పాల్గొన్నారు.

జిపిఎస్ ప్రత్యామ్నాయమే కాదు !

ప్రజాశక్తి- కలెక్టరేట్: పాత పెన్షన్ విధానానికి జిపిఎస్ ప్రత్యామ్నాయం కాదని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి జి.మధు అన్నారు. సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జిపిఎస్‌ను నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విపక్ష నేతగా వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానని వాగ్దానం చేసిన సిఎం జగన్, అధికారంలోకి వచ్చాక హామీలకు తిలోదకాలిస్తే విశ్వసనీయత ఎక్కడని ప్రశ్నించారు. పాత పింఛను విధానం అమలు కష్ట సాధ్యమన్న విద్యామంత్రి, జిపిఎస్‌పై సలహాలూ, ఫిర్యాదులు ఇస్తే పరిశీలిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

కొనసాగుతున్న 'ఉక్కు' జెఎసి దీక్షలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిచిపోయిందని బిజెపి రాజ్యసభ సభ్యుడు జివిఎల్.నర్సింహారావు ప్రకటించడం సరికాదని, దీనిపై ప్రధాని మోడీ ఇటువంటి ప్రకటన చేస్తే ప్రజలు నమ్ముతారని ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం అన్నారు. స్టీల్ ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు సోమవారానికి 912వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఐఎన్‌టియుసి అనుబంధ హెచ్‌పిసిఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్మికులు, నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలో ఏర్పాటు కావడం వల్లే సుమారు 30 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉపాధి లభించిందన్నారు. విశాఖలో ఏర్పాటైన మరికొన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో కూడా లక్ష మంది వరకూ ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఇటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం దారుణమన్నారు. దీక్షల్లో హెచ్‌పిసిఎల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్.తాతబాబు, కార్యదర్శి వై.నర్సింగరావు, ఐన్‌టియుసి జిల్లా నాయకులు కె.ఈశ్వరరావు, తాతబాబు, ఎం.కైలాష్ పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT NARSIPATNAM
O.S.No. 3 / 2023

Between:
Makireddi Venkata Kanaka Mahalaxmi ... Plaintiff
And:
Killo Ramakrishna Padal . . . Defendant
To
Killo Rama Krishna Padal
S/o. Balayya Padal, Teacher
G.P.S.T.W.School, R/o.S.Bodduputtu (V),
Vanajangi (PO), Paderu (M)
A.S.R.Raju Dist.

SUIT SUMMONS

యిందలి ప్రతివాదిపై O.S.No. 3/2023 దావా పరిహారము నిమిత్తం శ్రీకోర్టు వారు ఆదేశము ప్రకారము, మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను, తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు పంపడమైనది. సదరు విషయంలో మీకు ఎట్టి ఆక్షేపణ యున్నాను.తే:12-10-2023ది ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని అడ్వకేటు ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనిచో సదరు విషయమై మీపై పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురు. అని ఈ Suit Summons మూలంగా తెలియపర్చడమైనది.

Hg. Date : 12-10-2023

RUTHALA APPARAO
Advocate, 5th ward,
Narsipatnam.
Narsipatnam
Dt. 03-10-2023

IN THE HONOURABLE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE AT ANAKAPALLE
I.P. 1 / 2017

Between:
Sreedharala Satyanarayana . . . . Petitioner
And:
Garuda Venkata Rayulu (died) @ others . . . Respondents

NOTICE

To,
Respondent 69:
Theegala Rajeswari
W/o. Ramanayya Satty, Hindu,
aged 75 Years, House Wife,
D.No. 10-4-19, Jampavari Veedhi,
Anakapalle.
Respondent 70:
Theegala Paramatma
W/o. Ramanayya Satty, Hindu,
aged 75 Years, House Wife,
D.No. 10-4-19, Jampavari Veedhi,
Anakapalle.

Please take notice that the above insolvency petition is posted to **Dt. 13-10-2023** for your appearance. Hence you are here by informed to appear on **Dt. 13-10-2023 at 10-30 A.M.** before the Honourable Court in person or through advocate failing which appropriate orders will be pronounced in the insolvency petition by the Honourable Court.

(By Court Order)
K.P.V.RAMANAIAH
Advocate,
Anakapalle.

మహారాజశ్రీ గాజువాక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 675 of 2023 in
O.S.No. 242 of 2023

బిట్వీన్:
శ్రీమతి కొణతాల సూర్యకాంత భవానీ . . . పిటిషనర్ / వాది
మరియు:
1. శ్రీమతి కూటి మధుర మీనాక్షి
2. శ్రీమతి కూటి లావణ్య
4. శ్రీమతి కూటి దుర్గ

. . . రెస్పాండెంట్లు / ప్రతివాదులు

నోటీసులు రెస్పాండెంట్లు
నెం. 1 నుండి నెం. 3లకు

1వ రెస్పాండెంట్:
శ్రీమతి కూటి మధుర మీనాక్షి,
భర్త లేటు శ్రీకూటి సుబ్రహ్మణ్యేశ్వరరావు,
డో.నెం. 24-6-6/2, ప్లాట్‌నెం. A2,
జస్వంత్‌విల్లా, వినాయకనగర్, ఉడాకాలనీ,
పెదగంట్యాడ, విశాఖపట్నం-44
2వ రెస్పాండెంట్: శ్రీమతి కూటి లావణ్య
D/o. లేటు శ్రీకూటి సుబ్రహ్మణ్యేశ్వరరావు,
డో.నెం. 24-6-6/2, ప్లాట్‌నెం. A2,
జస్వంత్‌విల్లా, వినాయకనగర్, ఉడాకాలనీ,
పెదగంట్యాడ, విశాఖపట్నం-44
3వ రెస్పాండెంట్: శ్రీమతి కూటి దుర్గ
D/o. లేటు శ్రీకూటి సుబ్రహ్మణ్యేశ్వరరావు,
డో.నెం. 24-6-6/2, ప్లాట్‌నెం. A2,
జస్వంత్‌విల్లా, వినాయకనగర్, ఉడాకాలనీ,
పెదగంట్యాడ, విశాఖపట్నం-44

పై ముగ్గురు రెస్పాండెంట్లుకు తెలియజేయునది ఏమనగా 1 రెస్పాండెంటు భర్త గారు మరియు 2,3 రెస్పాండెంట్లు తండ్రిగారు అయిన శ్రీ కూటి సుబ్రహ్మణ్యేశ్వరరావుగారి నుంచి వారు చనిపోయిన తరువాత వారి యొక్క షాపు నెం. 2 మీకు దాఖలు పడినందున, షాపునెం.2 నిమిత్తం శ్రీకూటి సుబ్రహ్మణ్యేశ్వరరావుగారు పిటిషనర్‌గార్కి తేది: 11-05-2019న క్రియ అగ్రిమెంటు రూ. 10,00,000/-లకు అమ్ముటకు వ్రాయించి యిచ్చి రూ.5,00,000/- అడ్వాన్సుగా తీసుకుని యున్నందున, ఆ షాపు నెం.2ను మీరు పిటిషనర్‌కు రిజిస్ట్రేషన్ చేయకుండా, మీరు అమ్మజాపుతున్నందున పై పిటిషన్ వేసియున్నారు. కావున **తేది: 12-10-2023న ఉదయం గం. 10-30లకు** మీరు ముగ్గురు శ్రీకోర్టు వారు యుందు మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్లు ద్వారా గాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలియపర్చ వలెను. లేనియెడల మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని శ్రీ కోర్టు మీరు మీ పరోక్షంలో చట్ట ప్రకారం తీర్మానించెదరు, అని శ్రీకోర్టు వారి ఆర్డరు ప్రకారం తెలియపర్చుడమైనది.

B.MURALI KRISHNA RAJU
Advocate, Plot No. 109 & 110,
Bhavani Nagar, B.C.Road,
New Gajuwaka, Visakhapatnam-26
Cell : 9393260078

మహారాజశ్రీ గాజువాక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 242 of 2023

బిట్వీన్:
శ్రీమతి కొణతాల సూర్యకాంత భవానీ . . . వాది
మరియు:
1. శ్రీమతి కూటి మధుర మీనాక్షి
2. శ్రీమతి కూటి లావణ్య
4. శ్రీమతి కూటి దుర్గ

. . . ప్రతివాదులు

సమన్లు ప్రతివాదులు
నెం. 1 నుండి నెం. 3లకు

1వ ప్రతివాది: శ్రీమతి కూటి మధుర మీనాక్షి,
భర్త లేటు శ్రీకూటి సుబ్రహ్మణ్యేశ్వరరావు,
డో.నెం. 24-6-6/2, ప్లాట్‌నెం. A2,
జస్వంత్‌విల్లా, వినాయకనగర్, ఉడాకాలనీ,
పెదగంట్యాడ, విశాఖపట్నం-44
2వ ప్రతివాది: శ్రీమతి కూటి లావణ్య
D/o. లేటు శ్రీకూటి సుబ్రహ్మణ్యేశ్వరరావు,
డో.నెం. 24-6-6/2, ప్లాట్‌నెం. A2,
జస్వంత్‌విల్లా, వినాయకనగర్, ఉడాకాలనీ,
పెదగంట్యాడ, విశాఖపట్నం-44
3వ ప్రతివాది: శ్రీమతి కూటి దుర్గ
D/o. లేటు శ్రీకూటి సుబ్రహ్మణ్యేశ్వరరావు,
డో.నెం. 24-6-6/2, ప్లాట్‌నెం. A2,
జస్వంత్‌విల్లా, వినాయకనగర్, ఉడాకాలనీ,
పెదగంట్యాడ, విశాఖపట్నం-44

పై ముగ్గురు ప్రతివాదులకు తెలియజేయునది ఏమనగా 1 ప్రతివాది భర్త గారు మరియు 2,3 ప్రతివాదులకు తండ్రి గారైన శ్రీకూటి సుబ్రహ్మణ్యేశ్వరరావు గారు ప్లాట్లు మరియు షాపులను నిర్మాణము నిమిత్తం స్థలం యాజమాని శ్రీమహంకాళి మల్లికార్జునరావు గారి నుండి తేది: 07-10-2013న డవలప్‌మెంటు అగ్రిమెంటు పొంది 95% శాతము నిర్మాణము పూర్తి అవుతున్న సమయంలో తేది: 30-04-2021న కాలం చేసినారు. శ్రీ కూటి సుబ్రహ్మణ్యేశ్వరరావుగారు తన వాటాకు వచ్చిన దానిలో షాపునెం.2 శ్రీమతి కొణతాల సూర్యకాంత భవానీగారికి అనగా వాదికి గారికి రూ. 10,00,000/-లకు అమ్ముటకు తేది: 11-05-2019న క్రియ అగ్రిమెంటు వ్రాయించి యిచ్చి రూ.5,00,000/- తీసుకొనియున్నారు. తదుపరి మిమ్మల్ని రిజిస్ట్రేషన్ చేయమని అడిగినప్పటికి రిజిస్ట్రేషన్ చేయించి యివ్వనందున మీపై దావా వేసియున్నారు. కావున **తేది:12-10-2023న ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు ముగ్గురు శ్రీ కోర్టు వారి యుందు మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్లు ద్వారా గాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నయెడల తెలియపర్చవలెను. లేనియెడల మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని శ్రీ కోర్టు వారు మీ పరోక్షంలో చట్ట ప్రకారం తీర్మానించెదరని శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం తెలియపర్చుడమైనది.

B.MURALI KRISHNA RAJU
Advocate, Plot No. 109 & 110,
Bhavani Nagar, B.C.Road,
New Gajuwaka, Visakhapatnam-26
Cell : 9393260078

ఎంవివిఎస్ మూర్తికి ఘన నివాళి

ప్రజాశక్తి -మధురవాడ, విశాఖ కలెక్టరేట్ : గీతం వ్యవస్థాపకులు డాక్టర్ ఎంవివిఎస్.మూర్తి ఐదవ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గీతం సమీపంలోని ఆయన స్మృతివనం వద్ద కుటుంబీకులు, గీతం సిబ్బంది నివాళులర్పించారు. ఈ సందర్భంగా గీతం అధ్యక్షులు ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ, గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (గీతం) విద్యాలయాన్ని స్థాపించడానికి ఎంవివిఎస్.మూర్తికి మహాత్మాగాంధీ స్ఫూర్తి అని చెప్పారు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి పారిశ్రామిక, రాజకీయ, విద్యారంగాలలో మూర్తి తనదైన ముద్ర వేశారన్నారు. జీవితంలో విజయాలను, అపజయాలను సమంగా స్వీకరించడం, అంకితభావం, కష్టపడే తత్వం ఆయన నుంచి నేర్చుకోవలసిన విషయాలన్నారు. ఎంతటి కష్టమైనా గాంధీ మార్గంలో మూర్తి సాగించిన ప్రయాణాన్ని గీతం కొనసాగిస్తోందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ్, డాక్టర్ ఎంవివిఎస్.మూర్తి చిన్న కుమారుడు ఎమ్.లక్ష్మణరావు, గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు, జిమ్సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.గీతాంజలి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, మూర్తి కుటుంబ సభ్యులు, వివిధ కళాశాలల డీన్లు, ప్రిన్సిపల్స్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

దక్షిణంలో వైద్య శిబిరం

విశాఖ కలెక్టరేట్ : గీతం విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీ ఎంపీ ఎంవివిఎస్.మూర్తి వర్ధంతిని పురస్కరించుకొని దక్షిణ నియోజకవర్గంలోని 39వ వార్డులో గీతం సంస్థల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి విశాఖ పార్లమెంట్ ఇన్‌ఛార్జి ఎం.శ్రీభరత్, దక్షిణ నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండి బాబ్జి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ 39వ వార్డు అధ్యక్షుడు వాసుపల్లి దానేశ్, అబ్దుల్ గఫూర్ (లడ్డు), వార్డు మహిళా విభాగం కార్యదర్శి పి.కనక మహాలక్ష్మి, అబ్దుల్ రెహమాన్, వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రేమ సమాజంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఎంవిఎస్.మూర్తి స్మృతి వనం వద్ద నివాళులర్పిస్తున్న కుటుంబీకులు, గీతం సిబ్బంది

కొవ్వాడ, పెంటలో గడపగడపకు..

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని పి.కొవ్వాడ, పెంట గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రతి ఒక్కరినీ కలిసి ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలు కూడా అడిగి తెలుసుకుంటున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం.విజయ్‌కుమార్, ఎంపిపి రాంబాబు, వైసిపి మండల అధ్యక్షులు కె.లక్ష్మణరావు, నాయకులు జి.పెదరాయుడు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఆనందపురం : రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడికి జనసేన ఆధ్వర్యాన సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. ఆనందపురం మండలం పొడుగుపాలెం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు చందక రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇంటికి చేరుకున్నాడు. పవన్‌కల్యాణ్ పెట్టిన ఇన్సూరెన్స్‌లో భాగంగా ఆర్థిక సహాయాన్ని బాధితునికి పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ సందీప్ పంచకర్ల సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శాఖరి శ్రీనుబాబు, చంద్రరావు, మజ్జి శ్రీను, తమ్మిన అప్పలరాజు, డాక్టర్ పిన్నింటి సన్యాసిరావు, గోవింద్, కోరుకొండ మూర్తి, కుప్ప రామలక్ష్మి రాజశేఖర్, ప్రశాంత్ కుమార్‌నాయుడు, రాంపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



బాధితునికి ఆర్థిక సాయం అందజేస్తున్న జనసేన నాయకులు

రహంతుల్లా బేగ్ మృతికి ఎసిఎ సంతాపం

ప్రజాశక్తి -పిఎం.పాలెం : క్రికెట్ కోచ్ రహమతుల్లా బేగ్ మృతి పట్ల ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పి.శరత్ చంద్రారెడ్డి, కార్యదర్శి ఎస్ఆర్.గోపినాథ్‌రెడ్డి, అపెక్స్ మెంబర్లు సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రహమతుల్లా బేగ్ మృతి క్రికెట్ లోకానికి తీరని లోటు అన్నారు. క్రికెట్ కోచ్‌గా ఆరు దశాబ్దాల పాటు సేవలు అందించారని తెలిపారు. తన కెరీర్‌లో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌తో పాటు ఎస్ఎబ, శాప్, బిసిసిఐ, హెచ్‌సిఎలకు ఎన్నో సేవలందించారని పేర్కొన్నారు. కపిల్‌దేవ్, రవిశాస్త్రి, అజారుద్దీన్, శివరామకృష్ణన్, భరత్ అరుణ్, సంజయ్ మంజ్రేకర్, రాహుల్ ద్రవిడ్, వివిఎస్.లక్ష్మణ్, ఎంఎస్‌కె.ప్రసాద్ తదితర ఎంతో మంది అంతర్జాతీయ క్రికెటర్లకు ఆయన శిక్షణ ఇచ్చారని గుర్తు చేశారు.

ట్రాఫిక్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఆరిలోవ : రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా ఆరిలోవ పోలీస్‌స్టేషన్, నాని ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యాన హనుమంతువాక కూడలి వద్ద సోమవారం ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు, యూత్ సభ్యులు వాహనదారులను ఆపి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కలిగే పరిణామాలను వివరించారు. మైక్‌లో ట్రాఫిక్ నిబంధనలపై ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరిలోవ సిఐ సోమశేఖర్, క్రైమ్ ఎస్ఐ రుక్మానంగధరరావు, ట్రాఫిక్ ఎస్ఐ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి నాయకులు భేషరతుగా క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-సింహాచలం: జివిఎంసి 98వ వార్డు పరిధి సింహగిరి కొండపై టిడిపి నాయకులు మోత భక్తుల మనోభావాలను, స్వామివారిని అవమానించినట్లేనని, దీనిపై వారు తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని వార్డు వైసిపి నాయకుడు కొలుసు ఈశ్వరరావు డిమాండ్‌చేశారు. దీనిపై దేవస్థానం అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎయు విసి ప్రసాదరెడ్డి తదితరులు

పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక సంగివలస అనిల్ నీరుకొండ ఇంజినీరింగ్ కళాశాల ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నెమలిపురి సత్యనారాయణ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంగ్లీష్ ప్రొఫెసర్ డాక్టర్ జి చెన్నారెడ్డి రాసిన "బియాండ్ సెల్ఫ్, ఎంకె గాంధీ మై ఎక్స్‌పరిమెంట్స్ విత్ ట్రూత్ పుస్తకాన్ని ఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి.ప్రసాదరెడ్డి సోమవారం కళాశాలలో ఆవిష్కరించారు.

టిడిపి ఆధ్వర్యాన పలుచోట్ల

సత్యమేవజయతే దీక్షలు

ప్రజాశక్తి-యంత్రాంగం

చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి చేపట్టిన సత్యమేవజయతే దీక్షకు సంఘీభావంగా పలుచోట్ల ఆ పార్టీ నాయకులు సోమవారం దీక్షలు చేపట్టారు.

సీతమ్మధార : 26వ వార్డు తెలుగుదేశం కార్యాలయంలో సోమవారం సత్యమేవ జయతే దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కార్పొరేటర్ ముక్కా శ్రావణి, వార్డు టిడిపి అధ్యక్షులు ముక్కా కిషోర్ కుమార్, జనసేన నాయకులు బోడసింగి శ్రీధర్, బి.కన్నా, కె.బాల, ఎస్.వాసు పాల్గొన్నారు.

భీమునిపట్నం : భీమిలి పార్టీ కార్యాలయం వద్ద జనసేన నాయకులతో కలిసి టిడిపి నాయకులు సత్యమేవ జయతే పేరుతో నిరసన దీక్ష చేపట్టారు. టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు, జనసేన ఇంఛార్జి పంచకర్ల సందీప్, ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ దీక్షకు తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ సంఘీభావం తెలిపారు.

విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద టిడిపి దక్షిణ నియోజకవర్గ కార్యకర్తలు దీక్ష చేపట్టారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.శ్రీభరత్ కలిసి మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేశారన్నారు.

ఉక్కునగరం : సిబిఎన్ మిత్రమండలి ఆధ్వర్యాన అగనంపూడి ఫైలాన్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబిఎన్ మిత్రమండలి అధ్యక్షులు హర్షవర్ధన్ ప్రసాద్, కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు, పాండ్రంకి జయరాజ్, సీతారాం, పసుపులేటి శ్రీనివాస్, పూడి శాంతి, తిప్పల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ: చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మేజర్ పంచాయతీ ఏఎల్ పురంలో మాజీ జెడ్పీటీసీ చిటికెల తారక వేణుగోపాల్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు, కాగడాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సైకో పోవాలి సైకిల్ రావాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఉపమాకలో రిలే దీక్షలో పాల్గొన్న టిడిపి శ్రేణులు

నక్కపల్లి: మాజీ మండలంలోని ఉపమాకలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ మాజీ సభ్యులు, టిడిపి నాయకులు కొప్పిశెట్టి కొండబాబు బుజ్జి ఆధ్వర్యంలో రిలే దీక్ష చేపట్టారు. నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్ రాయవరం, కోటవురట్ల మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు తరలివచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, అబద్ధం, జానకి శ్రీను, నాయకులు కురందాసు నూకరాజు, దేవర సత్యనారాయణ, గింజాల లక్ష్మణరావు, కొప్పిశెట్టి జగదీశ్వరరావు, వైబోయిన రమణ, ప్రగడ వీరబాబు, దొరబాబు, తోలేటి శ్రీనివాస్, మెరుగు నాగేశ్వరరావు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: నారా భువనేశ్వరి చేపట్టిన నిరసన దీక్షకు సంఘీభావంగా నర్సీపట్నంలో కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ఆధ్వర్యంలో సోమవారం సంఘీభావ దీక్ష చేపట్టారు. ముందుగా స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అబీద్ సెంటర్ నుండి ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీగా వెళ్లి ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని బంకు వద్ద సంఘీభావ దీక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అయ్యన్న మాట్లాడుతూ, బ్రిటిష్ ప్రభుత్వం కంటే దారుణంగా మన రాష్ట్రంలో పరిస్థితి ఉందని విమర్శించారు. రాష్ట్రంలో గనులు, ఇసుక దోచుకు తింటున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలో మద్యం పూర్తిగా తగ్గిస్తామని చెప్పి బ్రాందీ షాపులపై అప్పు తెచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు.

చీడికాడ: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని తురువోలులో గాంధీ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ మాడుగుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీ విగ్రహం వద్ద సత్యమేవ జయతే దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోతల చిన్నం నాయుడు, కార్యదర్శి బొబ్బాది తాతారావు, సర్పంచ్ కొల్లి సూరినాయుడు, ఎంపిటీసీలు బీల కోటి, పైల ముత్యాల నాయుడు, ప్రసాద్, మాజీ కోణం జలాశయం చైర్మన్ గండి ముసలి నాయుడు, మాజీ సర్పంచ్‌లు దాలినాయుడు, సూర్యనారాయణ, వైస్ సర్పంచ్ రాములనాయుడు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు ఖండిస్తూ మండలంలోని హరిపాలెం గ్రామంలో సోమవారం టిడిపి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను మాజీ ఎమ్మెల్సీ పప్పుల చలపతిరావు ప్రారంభించారు. జనసేన పార్టీ ఎలమంచిలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి సుందరపు విజయ కుమార్ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కాండ్రేగుల సూర్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, టిడిపి నాయకుడు కర్రి అదిబాబు, మెరుగు బాబు నాయుడు, బి రాందాస్ పాల్గొన్నారు.

అనకాపల్లి : గాంధీ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు, మాజీ శాసనసభ్యులు పి గోవింద సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ సత్యమేవ జయతే దీక్షలు సోమవారం అనకాపల్లిలో చేపట్టారు.

మునగపాక రూరల్ : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో సోమవారం జిల్లా తెలుగు రైతు నాయకులు మల్ల వరాహ నరసింహారావు ఆధ్వర్యంలో బాబుతో నేను అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సైకో పోవాలి సైకిల్ రావాలని నినాదాలు చేస్తూ వీధులలో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్ల శేషుబాబు, మద్దాల పరమేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం



వడ్లపూడిలో మాట్లాడుతున్న వైటి.దాస్

ప్రజాశక్తి -యంత్రాంగం

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

ఉక్కునగరం : పాత వడ్లపూడి అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కెవిపిఎస్ విశాఖ జిల్లా అధ్యక్షుడు ఎం సుబ్బన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ స్టీల్ జోన్ నాయకులు వైటి.దాస్ మాట్లాడుతూ, పోరాటలు, విజయాలను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో దళితుల అభివృద్ధికి మరెన్నో ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. మనువాద మతోన్మాదానికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేద్దామన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థలు, వాటిలోని రిజర్వేషన్లు, ఎస్సి, ఎస్టి అత్యాచార నిరోధక చట్టాలను, సబ్ ప్లాన్‌లను కాపాడుకోవాలన్నారు. కెవిపిఎస్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుకోటి చిరంజీవి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సామాజిక సైకిల్ చైతన్య యాత్రలు జరిపి 60 రకాల కుల వివక్ష రూపాలను బహిష్కృతం చేసినట్లు వివరించారు. అంటరానితనం, కుల వివక్షతను వ్యతిరేకించే వారందరిని సమైక్యపరిచి మానవహారాలు, పాదయాత్రలు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో నూకరాజు, పుష్ప, కుమారి, గంగమ్మ, లక్ష్మి, దేవి, పద్మ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ములగాడ : 63వ వార్డు పరిధి చింతల్లోవలో కెవిపిఎస్ జెండాను సంఘం మల్కాపురంజోన్ కార్యదర్శి కొత్తలంక పెంటారావు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాటి గాంధీ ఆశయాలను, రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ నేటి పాలకులు దళిత, గిరిజన, మైనార్టీ, వెనుకబడిన తరగతుల కులవారిపై దాడులు, హింసలకు ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. మహాత్మా గాంధీ ఆశయసాధనలో నడిచినప్పుడే దేశానికి మనుగడ, ఖ్యాతి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పి.రామారావు, నీలయ్య, హరి, సత్తిబాబు, పైడిరాజు, రాహుల్ తదితర్లు పాల్గొన్నారు.



భీమిలిలో భాగం లక్ష్మి తదితరులు



చింతల్లోవలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

భీమునిపట్నం : స్థానిక ఎఎంసి కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ కాలనీలో సోమవారం కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాగం లక్ష్మి, సభ్యులు ఎం శివ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సత్యవతి

బిజెపి, ఆర్ఎస్ఎస్ హఠావో పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -గాజువాక : బిజెపి, ఆర్ఎస్ఎస్ హటావో, నారీ బచావో, భారత్ బచావో పోస్టర్‌ను ఐద్వా ఆధ్వర్యాన శీలానగర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి వై.సత్యవతి మాట్లాడుతూ, ఈ నెల 5వ తేదీన ఢిల్లీలో జరగనున్న నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కరుణ, మాధవి, దేవుడమ్మ, జి.మణి, బేబీ, పుష్ప, పద్మావతి పాల్గొన్నారు.



యతిరాజుల నాగేశ్వరరావును సత్కరిస్తున్న ప్రముఖులు

ఘనంగా యతిరాజుల జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పెందుర్తి : నాయుడుతోట హెల్పింగ్ హేండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యతిరాజుల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను జివిఎంసి 94వ వార్డు పరిధి అప్పలనర్సయ్య కాలనీలో సోమవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యతిరాజుల నాగేశ్వరరావు కేక్ కట్ చేశారు. కాలనీవాసులకు అల్పాహారం ఏర్పాటుచేశారు. పేదలకు చీరలు, వృద్ధులకు పండ్లు పంపిణీచేశారు. అనంతరం ఆయన్ను పలువురు ప్రముఖులు, మహిళలు భారీ గజమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, మహాత్మ గాంధీ స్ఫూర్తితో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకొని సమాజానికి తనవంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శరగడం చిన అప్పలనాయుడు, వైసిపి నాయకులు పేడాడ రమణికుమారి, సుబ్బారావు, రవీంద్రభారతి, గోవింద్ పట్నాయక్, కంచిపాటి జగదీష్, ప్రకాశ్, శ్రీనివాసరావు, డాక్టర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు నాయకులందరూ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎమర్జింగ్ గ్లోబల్ ఆర్డర్ - రెలెవన్స్ ఆఫ్ గాంధీయన్ థాట్స్‌పై సదస్సు

ప్రజాశక్తి-విశాఖపట్నం : గాంధీ అధ్యయన కేంద్రంలో "ఎమర్జింగ్ గ్లోబల్ ఆర్డర్ - రెలెవన్స్ ఆఫ్ గాంధీయన్ థాట్స్" అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ఎయు విసి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాంధీ ఆలోచన విధానాలను యువత అలవర్చుకోవాలన్నారు. నేడు ప్రపంచంలో చోటు చేసుకుంటున్న అనేక పరిణామాలను నిశ్చలంగా గమనించాల్సిన పరిస్థితి ఉందన్నారు. గాంధీ ఆలోచనల ద్వారా అనేక సవాళ్లకు జవాబు దొరుకుతుందని తెలిపారు. గాంధీ జీవితం మానవాళికి ఒక మంచి సందేశం ఇచ్చిందని, ముఖ్యంగా మనిషి అహంకారాన్ని విడనాడితే ఎటువంటి విజయాలు సాధించవచ్చో గాంధీ జీవితం తెలియ జేస్తుందని అన్నారు. మన ఆలోచన విధానమే మన సామర్థ్యాన్ని పెంచుతుందని, దానికి నిజమైన నిదర్శనం గాంధీ అని పేర్కొన్నారు. గాంధీ జీవితంలో ఎన్నో ఇబ్బందికర, అవమానకర సంఘటనలు జరిగినా నిరుత్సాహానికి గురికాలేదని, అదే ఆయన విజయాలకు కారణమని చెప్పారు. అందుకే ప్రపంచం నేడు ఆయనను గ్లోబల్ హీరోగా వర్ణిస్తుందని పేర్కొన్నారు. వివిటి-ఏపి స్కూల్ ఆఫ్ లా డీన్ ఆచార్య బెనర్జీ చక్కా మాట్లాడుతూ, గాంధీ ఆలోచనలు నిరంతరం దేశ ఐక్యతను, అభ్యున్నతిని కాంక్షించేవిగా ఉండటం వల్లనే ఆయన ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ విధానంలో గ్రీస్ నుంచి గ్లోబల్ పీస్ అంబాసిడర్ రానీయ లాంపో, ఆస్ట్రేలియా నుంచి గాంధీ ఎక్స్‌పర్మెంట్స్ ఫౌండర్ మార్గరెట్ హెపోర్ట్ ప్రసంగించారు. ఎయు గాంధీ అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య కె.సీతామాణిక్యం, ఆచార్య టి.శోభశ్రీ, మీడియా రిలేషన్స్ డైరెక్టర్ ఆచార్య చల్లా రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సు సావనీర్ పుస్తకాన్ని విసి ఆవిష్కరించారు. గాంధీ అధ్యయన కేంద్రంలో ఏర్పాటుచేసిన గాంధీ జీవిత విశేషాలకు సంబంధించిన చిత్ర పటాలు, పుస్తక ప్రదర్శనలను వీసి ప్రారంభించి, సందర్శించారు.

మత సామరస్యానికి జెవివి కృషి

ప్రజాశక్తి -గాజువాక : "మతసామరస్యాన్ని, దేశ సమైక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడాలని, హిందూ, ముస్లిం, క్రైస్తవులు ఎవరైతే నేమి మానవులే" అనే ఉద్దేశంతో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యాన మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా పాత గాజువాక సెంటర్‌లో జన విజ్ఞాన వేదిక వినూత్న కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు మతసామరస్యాన్ని ప్రబోధిస్తూ "హిందూ, ముస్లిం, క్రిస్టియన్", మహాత్మా గాంధీ, భరతమాత వేషధారణలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, అక్కిరెడ్డిపాలెం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీకాంతం మాట్లాడుతూ కులమతాలకతీతంగా విద్యార్థి స్థాయిలోనే చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ, ఇటీవల కాలంలో మతోన్మాదం పెచ్చరిల్లుతోందని, మతసామరస్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, హిందూ, ముస్లిములు, వివిధ మతాల ఐక్యత కోసం మహాత్మా గాంధీ తన ప్రాణాన్ని ఫణంగా పెట్టారని, ఆయన జయంతి రోజునే "మతసామరస్య దినం"గా జెవివి ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. భవిష్యత్తులో జరగబోయే కార్యక్రమాలకు విద్యావేత్తలు, పుర ప్రముఖులు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కరణం కనకారావు, సిఐటియు నాయకులు రాంబాబు, సబ్ ఇన్‌స్పెక్టర్ నజీర్, జెవివి నాయకులు వెంకటరాజు, ఎం.సింహాచలం, గంగేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకటరావు, లక్ష్మణరావు, కమలాకర్, సిహెచ్.సత్య రంగనాథ్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంచి కళాకారులుగా ఎదగాలి

జబర్దస్త్ ఫేమ్ సత్తిపండు



జీ మా యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభిస్తున్న జబర్దస్త్ సత్తిపండు

ప్రజాశక్తి -గాజువాక : అందరూ మంచి కళాకారులుగా ఎదగాలని జబర్దస్త్ ఫేమ్ సత్తిపండు అన్నారు. గాజువాక మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యాన జీ మా యూట్యూబ్ ఛానల్ సోమవారం గాజువాకలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరూ మంచి కళాకారులుగా ఎదిగినప్పుడే మంచి ఫలితం లభిస్తుందన్నారు. కళలో 24 విభాగాలు ఉంటాయని, వాటిన్నింటి పట్ల కళాకారులు మక్కువ చూపెట్టాలని సూచించారు. అనంతరం జీ మా ఆధ్వర్యాన నిర్మాణం చేపట్టే స్కిట్లను యూట్యూబ్ ఛానల్లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా నక్క లక్ష్మణరావును గాజువాక మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ కళాకారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీ మా సంఘం అధ్యక్షులు గుడివాడ శ్రీనివాసరావు, కార్యదర్శి మానెల పైడిరాజు, కోశాధికారి ఊరుకూటి వెంకటేశ్వరరావు, పూజారి అప్పలనాయుడు, గండేపల్లి అప్పారావు, సరసపల్లి నూకరాజు, వైస్ ప్రెసిడెంట్ బాల, బాబ్జీ, దుబాయ్ రాజు, సుజాత, నాగమణి, దర్శకులు నవీన్, రాజేష్, అప్పారావు, లిరిక్ రైటర్లు విఆర్ ఇవిఆర్ జీ మా కళాకారులు వరలక్ష్మి, మంగ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గోస్తనీపై కాజ్‌వే నిర్మించాలి

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం తాటితూరు గోస్తనీపై కాజ్‌వే నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును జనసేన భీమిలి నియోజకవర్గ ఇంచార్జి పంచకర్ల సందీప్ డిమాండ్ చేశారు. సోమవారం తాటితూరుకు చెందిన పలువురు జనసేనలో చేరారు. కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2022లో కాజ్‌వే నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పద్మనాభం మండలం పాండ్రంగిలో కూడా వంతెన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తేనే వేసే శిలాఫలకాలకు సార్థకత చేకూరుతుందన్నారు. తాటితూరులో కాజ్‌వే నిర్మాణ పనులు నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని, లేకుంటే శిలాఫలకం వేసిన చోటనే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సభలో జనసేన నాయకులు నక్కా శ్రీధర్, నవిరి రాజు, కిరణ్‌కుమార్, అక్కరమాని దివాకర్, బోయి సూరెడ్డి, టిడిపి నాయకులు పతివాడ రాంబాబు, కొమర రాము తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి బాసట

ప్రజాశక్తి -గోపాలపట్నం : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బెల్లాని మురళీమోహన్ కుటుంబానికి తనతో చదువుకున్న పూర్వ విద్యార్థులు బాసటగా నిలిచారు. గోపాలపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 సంవత్సరంలో 10వ తరగతి చదివిన మురళి మోహన్ పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఆ బ్యాచ్ విద్యార్థులు సోమవారం బాజీ జంక్షన్ ఎస్‌సి కాలనీలో కుటుంబ సభ్యులు నిర్వహించిన పెద్ద కర్మకు వెళ్లి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. అనంతరం పిల్లల చదువుల నిమిత్తం రూ.50వేల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.

గిట్టుబాటు ధర కోసం ఐక్య ఉద్యమం

స్వామినాథన్ సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

ప్రజాశక్తి-అనకాపల్లి

స్వామినాథన్ ఆశయం మేరకు వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కోసం ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం అన్నారు. హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సంతాప సభ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక దొడ్డి రామునాయుడు భవనంలో నిర్వహించారు. ముందుగా స్వామినాథన్ చిత్రపటానికి లోకనాథం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో కరువు కాటకాల నుండి అందరికీ ఆహార ధాన్యాలు అందే దేశంగా డాక్టర్ స్వామినాథన్ కృషి చేశారని తెలిపారు. బెంగాల్‌లో కరువు కాటకాలలో లక్షలాదిమంది మరణించారని, దీనిని ప్రత్యక్షంగా చూసి చలించిన స్వామినాథన్ డాక్టర్ అవ్వాలన్న తన నిర్ణయాన్ని మార్చుకొని వ్యవసాయ శాస్త్రవేత్తగా మారారని గుర్తు చేశారు. గోధుమలు, ధాన్యం అధిక దిగుబడులు వచ్చేటట్టు పరిశోధనలు నిర్వహించి భారతదేశాన్ని ఆహార కొరత నుండి రక్షించి విదేశాన్ని ఎగుమతులు చేసే దేశంగా రూపొందడానికి సోమనాథన్ కృషి మరువలేనిదని కీర్తించారు. రైతాంగానికి మద్దతు ధర కావాలని, పెట్టిన పెట్టుబడులకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వానికి స్వామినాథన్ సూచించారని పేర్కొన్నారు. అటువంటి మానవతావాది వ్యవసాయ శాస్త్రవేత్త మరణించడం మన దేశానికి తీరని లోటన్నారు. నేడు ప్రభుత్వాలు రైతాంగానికి నష్టం కలిగించే చట్టాలను తీసుకొస్తున్నాయని, రైతులకు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం సిపిఎం సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ, గండి నాయన బాబు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, ఎం.అప్పలరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శంకరరావు, వివి.శ్రీనివాసరావు, గంటా శ్రీరామ్, గనిశెట్టి సత్యనారాయణ, జి.దేవుడు నాయుడు, కర్రి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



స్వామినాథన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న లోకనాథం, సిపిఎం నేతలు



ఖైదీలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఖైదీల సంక్షేమ దినోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి

స్థానిక సబ్ జైల్లో సోమవారం ఖైదీల సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి జైలు సూపరింటెండెంట్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జైలులోని 49 మంది ఖైదీలకు దుప్పట్లు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జైలు సూపరింటెండెంట్ వైఎన్.గణేష్ రెడ్డి మాట్లాడుతూ బాపూజీ జయంతిని దేశ వ్యాప్తంగా ఖైదీల సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తారన్నారు. ఖైదీలలో పరివర్తన, సంస్కరణలు, సంక్షేమం కోసం జైళ్ల శాఖ సిబ్బంది వారిలో మంచి మార్పునకు కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్, మాజీ జైలు హెడ్ వార్డర్ బల్లా నాగభూషణం, రోటరీ క్లబ్ అధ్యక్షులు పిజె.నాయుడు, సభ్యులు, మాజీ తహాశీల్దార్ పట్నాల కృష్ణమోహన్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

లాఫింగ్ క్లబ్ కార్యక్రమాలు పున:ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి లాఫింగ్ క్లబ్ కార్యక్రమాలు పున:ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి గవరపాలెం మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా కార్యక్రమం జరిగింది. బుద్ధ శివాజీ జ్యోతి ప్రజ్వలన చేసి నూతన కార్యవర్గాన్ని ప్రేక్షకులకు పరిచయం చేశారు. అనంతరం నిర్వహించిన జబర్దస్త్ కామెడీ షో, లాఫ్టర్స్ ఫన్ క్లబ్, విశాఖపట్నం వారి కోరుకొండ రంగారావు (గిన్నీస్ వరల్డ్ రికార్డ్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్) పి. ప్రవీణ్ కుమార్, ఎమ్. రమ కుమారి, కె. జోషిత కామెడీ స్కిట్స్ అండ్ జోక్స్ కార్యక్రమం ఆద్యంతం అలరించింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దాడి వాసు, కార్యదర్శి బొడ్డేడ మురళి, కోశాధికారి రాపేటి నారాయణరావు, ముఖ్య ప్రోత్సాహకులు కొణతాల పూర్ణచంద్రరావు, బుద్ధ సత్యనారాయణ, కెఎం నాయుడు, బొడ్డేడ రాజేష్, కాండ్రేగుల సీతారాం, బాబ్జి, పెంటకోట రమేష్, దాడి స్వామి నాయుడు, రుద్దగిరి శ్రీనివాసరావు, బుద్ధ శ్రీనివాసరావు, వెలగా దవాన్ పాల్గొన్నారు.



అతిథులను సత్కరిస్తున్న లాఫింగ్ క్లబ్ ప్రతినిధులు

ఘనంగా కాండ్రేగుల చందు జన్మదిన వేడుకలు



అభిమానులతో ఊరేగింపుగా వెళ్తున్న కాండ్రేగుల చందు

ప్రజాశక్తి- మునగపాక రూరల్

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామికవేత్త కాండ్రేగుల చందు జన్మదిన వేడుకలు మండలంలోని నాగులాపల్లి, మునగపాక, వాడ్రాపల్లి గ్రామాలలో అభిమానుల మధ్య సోమవారం ఘనంగా జరిగాయి. వాడ్రాపల్లి గ్రామంలో చందు అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పుష్పాలు జల్లి వీధులలో ఊరేగించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేసి పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. చందు స్వగ్రామం నాగులపల్లిలో మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అభిమానులు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, వైసిపి నాయకులు బొడ్డేడ లిల్లీ, చందు అభిమానులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్లో మొక్కలు నాటిన చందు

అనకాపల్లి : జన్మదిన వేడుకల్లో భాగంగా స్థానిక గాంధీనగరంలోని బీసీ హాస్టళ్లలో కాండ్రేగుల చందు మొక్కలు నాటారు. ఆయనకు హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ స్వాగతం పలికారు. హాస్టల్లో గదులను పరిశీలించిన అందుతున్న సౌకర్యాలను విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. పూడిమడక రోడ్డు నుండి చందు అభిమానుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నెహ్రూచౌక్ మీదుగా రింగు రోడ్డులోని మార్కెట్ యార్డు వరకు నిర్వహించారు. అక్కడ గాంధీ విగ్రహానికి చందు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మురళి, వైసీపీ వైద్య విధాన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొడ్డేడ లక్ష్మీ నరసింహారావు, తిమ్మారాజుపేట వైస్ ప్రెసిడెంట్ రాపేటి రాము, దూళం గోపి, బీశెట్టి జగన్, బొడ్డేడ కిరణ్, వీర్రాజు, లోకేష్, వెంకటేష్, ఆళ్ల ప్రవీణ్, పెదపాటి శివ, భాను, వంశీ పాల్గొన్నారు. జన్మదినం సందర్భంగా చందు గవరపాలెంలోని శ్రీభోగలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు ఘన స్వాగతం పలకగా చందు ప్రత్యేక పూజలు నిర్వహించి ఖండువా వేసి, తీర్థ ప్రసాదాలను అందజేసి సత్కరించారు.



హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతున్న జనసేన నేత రాజు

దయనీయంగా సంక్షేమ హాస్టళ్లు

ప్రజాశక్తి-చోడవరం

మండలంలో సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి దయనీయంగా ఉందని జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి పివిఎస్ఎన్ రాజు అన్నారు. సోమవారం మండలంలో పలు హాస్టళ్లను ఆయన సందర్శించారు. అక్కడి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో చదువుతున్న విద్యార్థి విద్యార్థినీలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, సరిపడా మరుగుదొడ్లు లేక నానాయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలావరకు హాస్టళ్లలో సిబ్బంది కొరత వల్ల పిల్లలను చూసుకునేవారు కరువయ్యారన్నారు. వెంటనే హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గూనూరు మూలునాయుడు, కర్రి రమేష్, నందవరపు రమాదేవి, నరవ సరోజిని, అల్లం అప్పారావు, వెంకట అప్పారావు, పీల మహేష్, కరనం శేఖర్, మంగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి-కె.కోటపాడు

కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర దేముడు ఆధ్వర్యాన స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ చిత్ర పటానికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేముడు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, కల్లుగీస్తూ ప్రమాదంలో మరణించిన వారికి దహన సంస్కారాలు నిమిత్తం రూ.25వేలు, దెబ్బలు తగిలిన వారికి రూ.15 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.



గాంధీజీ చిత్ర పటానికి వినతిపత్రం అందజేస్తున్న దేముడు

ఎస్ఎస్ఎ కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని గాంధీ విగ్రహాలకు వినతి

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఎ)లో పని చేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని కోరుతూ సమగ్ర శిక్ష, కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యాన సోమవారం గాంధీ జయంతి సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో గాంధీజీ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు.

అనకాపల్లి : ప్రభుత్వం కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గాంధీ జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద ఎస్-ఎస్ఎ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు నిరసన తెలిపారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గాంధీ విగ్రహానికి అందజేశారు. అక్కడ నుండి ర్యాలీగా బెల్లం మార్కెట్‌కు వెళ్లి అక్కడున్న మహాత్ముని విగ్రహానికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బి.అచ్యుతకృష్ణ, చదరం రామచంద్ర, నూకేష్ పాల్గొన్నారు.



సబ్బవరంలో వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

సబ్బవరం : సమగ్ర శిక్ష అభియాన్‌లోని అన్ని విభాగాల కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, కళాభారతి, వి.గౌరీశంకర్, ఆర్.రమణ, ఎస్.భూలక్ష్మి, నాగమణి, వెంకట లక్ష్మి, కోటాన ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

నక్కపల్లి : నక్కపల్లి, పాయకరావు పేట, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాలకు చెందిన సమగ్ర శిక్షా ఉద్యోగులు స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గాంధీజీ విగ్రహానికి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేసి ఆందోళన చేపట్టారు. సమగ్ర శిక్షా, కేజీబీవీలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని, హెచ్ఆర్ఏ, డిఏ, పదవీ విరమణ వయస్సు 62 కు పెంపు, వేతనంతో కూడిన లీవులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ జి.నాగేశ్వరరావు, సంఘ నాయకులు డి.అప్పారావు, డి.ఝాన్సీ, వి.నా, టీ కాసులు పాల్గొన్నారు

భీమునిపట్నం : సమగ్ర శిక్ష, కెజిబివిలో ఏళ్ల తరబడి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న తమకు కనీస వేతనాలు ఇవ్వాలని, వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ స్థానిక ఎండిఓ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఫెడరేషన్ ప్రతినిధులు కె.గురువులు, సూర్యనారాయణ, శివదయాళ్, త్రినాధ్ పాల్గొన్నారు.



నక్కపల్లిలో గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం



గాంధీకి పూలమాల వేసి వినతి ఇస్తున్న జర్నలిస్టులు

జర్నలిస్టుల సత్యాగ్రహ దీక్షలు

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, ఎపియుడబ్ల్యుజె పిలుపు మేరకు సోమవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో జర్నలిస్టులు సేవ్ జర్నలిజం డే సత్యాగ్రహ దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు ఇచ్చారు. నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

దేవరాపల్లి : జర్నలిస్టుల న్యాయపరమైన కోర్కెలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ స్థానిక పాత్రికేయులు నల్ల రిబ్బన్లు ధరించి, స్థానిక రామాలయం వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాత్రికేయులు బి.రామరాజు, కాటపల్లి అప్పారావు, బొడ్డు వెంకట శివప్రసాద్, పచ్చిపులుసు గున్నయ్య శెట్టి (నానాజీ) పాల్గొన్నారు.

కె.కోటపాడు : పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని సోమవారం అయ్యన్న విద్యాసంస్థల ప్రాంగణంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నేమాల సత్యనారాయణ, కుబిరెడ్డి రాధాకృష్ణ, ఎస్‌జెవి.సత్యనారాయణ, నీలి శ్రీను పాల్గొన్నారు.

అనకాపల్లి : జర్నలిజాన్ని కాపాడాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయం ముందు జర్నలిస్టులు ధర్నా చేపట్టారు. అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు నిబంధనలను తొలగించాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అనకాపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది వడ్డాదిలో జర్నలిస్టుల సమస్యలపై గాంధీజీకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్.రాము, ఎస్.రామకోటి, ఆకుల నాగేశ్వరరావు, బత్తుల వేణు, కడియం శ్రీనివాస్ పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో గాంధీ విగ్రహం వద్ద సత్యాగ్రహ దీక్ష సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఏపియుడబ్ల్యూజె ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు సిహెచ్ బిఎల్ స్వామి మాట్లాడుతూ, అక్రిడేషన్ కార్డుల మంజూరులో అడ్డగోలు నిబంధనలను తొలగించాలన్నారు. జర్నలిస్టులకు రైల్వేలో ప్రయాణ రాయితీని పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు కిశోర్ చింతల, బేరా బాబ్జి, పి.ప్రభాకర్, బి.సత్యనారాయణ పాత్రికేయులు పాల్గొన్నారు.

పేదలకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-అచ్యుతాపురం

కీర్తిశేషులు కెకెవిఎన్.వర్మ జయంతి సందర్భంగా వర్మ సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని మార్టూరు గ్రామంలో సోమవారం పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు ఎన్.అచ్యుత రామరాజు చేతుల మీదుగా పేదలకు ఆర్థిక సహాయం అందజేశారు. రంగాల పైడిరాజు కుటుంబానికి రూ.20వేలు, జాగారపు సన్యాసిరావు కుటుంబానికి రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ కెవి.రమణ, గ్రామ సర్పంచ్ కెకె.రమేష్ బాబు, కెకె.బాబ్జి బాబు, హరిబాబు, నూకంబిక కమిటీ చైర్మన్ శ్రీనుబాబు, నారాయణ బాబు, ఆంజనేయరాజు, జి గోవింద్, అప్పారావు, ఎల్ చిన్నారావు, పైడి, శివరాం, తార్కేష్ పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి, బిసి రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్‌గా సూదికొండ

ప్రజాశక్తి-అనకాపల్లి

ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక (రి) అనుబంధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్‌గా అనకాపల్లి జిల్లాకు చెందిన సూదికొండ మాణిక్యాలరావును నియమిస్తూ నియామక పత్రాలను సోమవారం అందజేశారు. స్థానిక కొడుగంటి గోవిందరావు భవన్లో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు అనకాపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి అదపాక రామచంద్రరావు, జిల్లా అధ్యక్షులు పెట్ల నాగేశ్వరావు సూదికొండ మాణిక్యాలరావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదిక జిల్లా నేతలు కొల్లి సత్యారావు, వారధి గోవిందరావు, గురుంపల్లి వెంకటరావు, కశింకోట నాగేశ్వరావు పాల్గొన్నారు.

5న ఉక్కు బహిరంగ సభను జయప్రదం చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

ప్రజాశక్తి-అనకాపల్లి

విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం సిపిఎం ఆధ్వర్యాన ఈ నెల 5న విశాఖపట్నం కూర్మన్నపాలెం జంక్షన్‌లో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పిలుపునిచ్చారు. స్థానిక కార్మిక, కర్షక భవనంలో సోమవారం సిపిఎం జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తున్న స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20 నుండి అక్టోబర్ 1 ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉక్కు రక్షణ బైక్ యాత్ర చేసినట్లు చెప్పారు. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడానికి సిపిఎం చేస్తున్న పోరాటంలో భాగంగా ఈ నెల 5న జరుగు బహిరంగ సభకు సిపిఎం అఖిలభారత ప్రదాన కార్యదర్శి సీతారాం ఏచూరి ముఖ్య అతిథిగా హాజరౌతున్నారని, ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఎందరో పోరాటం, త్యాగాలు, 32 మంది బలిదానంతో ఏర్పడిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, ఎం.అప్పలరాజు, జిల్లా నాయకులు ఆర్.శంకరరావు, జి.శ్రీరామ్, వివి.శ్రీనివాసరావు, ఎ.బాలకృష్ణ, గనిశెట్టి సత్యనారాయణ, ఆర్.రాము, ఎ.రాజు, కె.గోవిందరావు, జి.దేముడు నాయుడు, కె.అప్పారావు, గండి నాయనబాబు, సాపిరెడ్డి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ జయప్రదానికి ప్రచారం

అచ్యుతాపురం : విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ఈ నెల 5న జరుగు భారీ బహిరంగ సభకు తరలిరావాలని కోరుతూ సిపిఎం అచ్చుతాపురం మండల కన్వీనర్ ఆర్.రాము కార్మికులతో సమావేశాలు నిర్వహించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు బాతు లాంటి విశాఖ ఉక్కును కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు ధారాదత్తం చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రాజాన సత్తిబాబు, వెంకటరావు, ఈశ్వర్‌రావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ యాత్ర

మధురవాడ : విశాఖ ఉక్కు రక్షణ యాత్రలో భాగంగా కూర్మన్నపాలెంలో ఈ నెల 5వ తేదీన చేపట్టే బహిరంగసభను జయప్రదం చేయాలని సిపిఎం మధురవాడ జోన్ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోరుతూ చేపట్టిన ద్విచక్ర వాహన యాత్రను సోమవారం కొమ్మాది కూడలి వద్ద సిపిఎం మధురవాడ జోన్ కమిటీ నాయకులు బి భారతి జెండా ఊపి ప్రారంభించారు. ఈ యాత్ర సాయిరాం కాలనీ రోడ్డు, కొమ్మాది ఎస్‌సి కాలనీ, కొమ్మాది విలేజి కె2, కె1, కె3 కాలనీలు, బక్కన్నపాలెం, పిఎం పాలెం ప్రధాన రహదారి, మీదుగా కార్ షెడ్ కూడలి, మధురవాడ వంతెన మీదుగా తిరిగి కొమ్మాది చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఎం మధురవాడ జోన్ కార్యదర్శి డి.అప్పలరాజు మాట్లాడుతూ, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకునే క్రమంలో చేపట్టిన యాత్ర ముగింపు సభకు సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతన్నారని, ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.రాజ్‌కుమార్, జి.కిరణ్, గౌరీ, ఎస్.రామప్పడు, కె.సన్యాసిరావు, కె.పద్మ, కె.సుజాత, డి.కొండమ్మ, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



కార్మికులతో కలిసి నినాదాలు చేస్తున్న రాము



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న సిపిఎం నాయకులు భారతి

నెల రోజులకే 'ఆహా క్యాంటీన్' మూసివేత



ఆహా క్యాంటీన్‌లో భోజనం రెడీగా ఉన్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి - యలమంచిలి

పల్లెల నుంచి పనుల కోసం పట్టణాలకు తరలి వచ్చే పేదల కోసం తక్కువ ధరకే ఆహారం అందించాలనే లక్ష్యంతో 'ఆహా క్యాంటీన్'లు ఏర్పాటు చేస్తున్నట్లు వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది. మెప్మా సారధ్యంలో యలమంచిలి, నర్సీపట్నం మున్సిపాలిటీలో చెరొక్కటి ప్రారంభించింది. యలమంచిలి మున్సిపాలిటీలో బస్టాండ్‌కు సమీపంలో ఆగస్టు 26న ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్ నెల తిరక్కుండానే మూతపడింది. తక్కువ ధరకే అందిస్తామన్న మధ్యాహ్న భోజనం రూ.45 చొప్పున అమ్మితే గాని గిట్టుబాటు కావడం లేదని నిర్వాహకులు చెబుతుంటే, ఆ ఖరీదుకు స్థానిక హోటళ్లలోనే ఆహారం లభ్యమౌతోందని వినియోగదారులు పెదవి విరుస్తున్నారు. ఆహా క్యాంటీన్‌కు దగ్గరలోనే పోస్టాఫీసు దగ్గర రూ.40కే గుడ్డు కూరతో భోజనం, అక్కడకు దగ్గరలోనే మరో బడ్డీలో రూ.59కే నాన్‌వెజ్ బిర్యానీ అందిస్తుండడంతో అక్కడకు క్యూలు కట్టి మరీ ఎగబడుతున్నారు. ఆహా క్యాంటీన్‌లో వెజ్ బిర్యానీ ప్యాకెట్ రూ.45కు విక్రయిస్తుండడంతో దానికి గిరాకీ లేక మూతపడిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మరో పక్క టిడిపి నిర్వహిస్తున్న 'అన్న కాంటీన్'లో 5 రూపాయిలకే భోజనం దొరుకుతోంది. వీటితో ఆహా క్యాంటీన్ పోటీ పడలేకపోతోందని అంటున్నారు. మూతపడిన ఆహా క్యాంటీన్ స్థానం ఆక్రమణలకు గురౌతోంది.

మళ్లీ ప్రారంభిస్తాం

క్యాంటీన్‌లో తినే సౌకర్యం లేదు. కనీసం కొనుక్కోవడానికొచ్చే వారు నిలబడ్డానికి నీడలేదు. నాణ్యత పాటించడం, ప్యాకింగ్ ఖర్చులు వెరసి ధర ఎక్కువగా ఉన్నట్లు వినియోగదారులు భావిస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వం తరపున రూ.13,000 వెచ్చించి అందించిన టెంట్ గుడారాలు తుఫాను, వర్షాలకు గాలికి ఎగిరిపోయి విరిగిపోవడంతో వాటిని రిపేరు చేసి, అదే స్థలంలో గిట్టుబాటయ్యే మెనూతో తిరిగి ప్రారంభించబోతున్నాం. ఇవన్నీ ప్రాథమిక అవరోధాలు మాత్రమే.

- పద్మావతి, మెప్మా మేనేజరు



అతిథిని సత్కరిస్తున్న జర్నలిస్టులు

ప్రెస్‌క్లబ్ పటిష్టతకు కృషి

ప్రజాశక్తి- అనకాపల్లి

ఏపీయుడబ్ల్యుజే అనకాపల్లి ప్రెస్‌క్లబ్ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక జార్జ్ క్లబ్ ఆవరణలో సోమవారం అనకాపల్లి క్లబ్ అధ్యక్షులు కోయిలాడ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పెంటకోట జోగినాయుడు, జిల్లా కార్యదర్శి కోరాడ చంద్రరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి ఆళ్ల వెంకట అప్పారావు, జిల్లా నాయకులు మల్ల భాస్కర్ పాల్గొని మాట్లాడారు. అనంతరం అనకాపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అనకాపల్లి ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ సర్వారావు, ఉపాధ్యక్షులుగా వేగి రామచంద్రరావు, మల్ల రాము, కోశాధికారిగా డి.రామచంద్ర రావు, సహాయ కార్యదర్శులుగా ఎన్ఎస్ఎన్ మూర్తి, శరగడం సీతారాం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మద్దాల కృష్ణారావు, కార్యవర్గ సభ్యులుగా ఎం నారాయణమూర్తి, కర్రి గంగాధర్, బొద్దపు కిరణ్, గంగాధర్, పావాడ సన్యాసిరావు, భీమరశెట్టి గణేష్, నంబరు సత్యారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

హైకోర్టు తీర్పును ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం
- ల్యాండ్ పూలింగ్ నిర్వాసితుల ఆందోళనకు సంఘీభావం

ప్రజాశక్తి- అనకాపల్లి

హైకోర్టు తీర్పును ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. మండలంలోని కూండ్రం, కుంచంగి, విజె.పాలెం గ్రామాల ల్యాండ్ పూలింగ్ నిర్వాసితులు తమ సమస్యలు పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనకు సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, మండలం కార్యదర్శి గంటా శ్రీరామ్, మండల కమిటీ సభ్యులు కాళ్ళ తేలయ్యబాబు తదితరులు సోమవారం సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ నిర్వాసితులకు కేటాయించిన ప్లాట్లను వెంటనే రిజిస్ట్రేషన్ చేసి అప్పగించాలని, కనీసం నష్ట పరిహారం రూ.20వేలు, ఎకరానికి పైబడిన ప్రతి ఎకరాకు అదనంగా రూ.20వేలు చొప్పున సంవత్సరానికి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల నిర్వాసితులకు ఎకరానికి 36 సెంట్లు చొప్పున భూమి ఇవ్వాలని, విఎంఆర్‌డిఎ నిబంధనలు పాటించి వెంటనే ప్లాట్లను అభివృద్ధి చేసి అప్పగించాలని కోరారు. లేదంటే పోరాటం తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాయలు, పింజులుతో ఉన్న జీడి తోటలను అర్ధాంతరంగా కూలదోసిన ప్రభుత్వం, నాలుగు సంవత్సరాలు అవుతున్నా నిర్వాసితులకు న్యాయం చేయక పోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరరావు, కుమార్, కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

మహాత్మా గాంధీకి ఘన నివాళి



జివిఎంసి వద్ద గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మేయర్ హరివెంకటకుమారి

ప్రజాశక్తి-యంత్రాంగం: **జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్ర పటాలు, విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు.**

పెందుర్తి : ఎపి మహిళా సమాఖ్య ఆధ్వర్యాన పెందుర్తి ఎంపిడిఒ కార్యాలయంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు విమల, ఎమ్.ఎ.బేగం, కె.వనజాక్షి, ఎన్.అరుణ, ఎ.అన్నపూర్ణ, పి రమణమ్మ, అనురాధ, రమాదేవి పాల్గొన్నారు. పెందుర్తి శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ బి.సూర్యకళ ఆధ్వర్యాన జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పిఎసిఎస్ చైర్మన్ శరగడం నరసింహమూర్తి, వేగి దివాకర్, ఉమామహేశ్వరరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గీతం అధ్యక్షులు ఎం.శ్రీభరత్, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు తదితరులు పాల్గొన్నారు. జిల్లా వైసిపి కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు ఆధ్వర్యాన మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ వరదు కల్యాణి, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు పాల్గొన్నారు. ఎండాడ జనసేన పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. సందీప్ పంచకర్ల, చంద్రరావు, శేఖరి శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబుకు మద్దతుగా పలువురు మహిళలు దీక్ష చేపట్టారు. సిపిఎం, సిఐటియు ఆధ్వర్యాన కొమ్మాది పెట్రోల్ బంక్ కూడలి వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.అప్పలరాజు, బి.భారతి, సిఐటియు నాయకులు పి.రాజ్‌కుమార్, డి.కొండమ్మ, జి.కిరణ్, ఎస్.రామప్పడు, కె.సన్నీ, ఎం.రాజు పాల్గొన్నారు.



అనకాపల్లి లో నివాళి అర్పిస్తున్న కలెక్టర్

పద్మనాభం : పద్మనాభం మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపిపి రాంబాబు, ఎంపిడిఒ పూలమాలలు వేశారు. పాండ్రంగి పంచాయతీ కొరపల్లిలో గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రూపాకుల రవికుమార్ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఆనందపురం : ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి వైసిపి మండల అధ్యక్షులు బంక సత్యనారాయణ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆనందపురం కూడలిలోని జనసేన రూరల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మజ్జి శ్రీను, తమ్మిన అప్పలరాజు, డాక్టర్ పిన్నింటి సన్యాసిరావు, తాడివాడ శివకృష్ణ పాల్గొన్నారు. ఆనందపురం 24 కాలనీలో జై జవాన్ ఫౌండేషన్ అధ్యక్షులు కుప్ప రాజశేఖర్, వైస్‌ప్రెసిడెంట్ ముడసల శ్రీను, కోశాధికారి రామలక్ష్మి నివాళుర్పించారు

మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కారుణ్య కేన్సర్, హెచ్ఐవి ఫౌండేషన్, లీడర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యాన స్థానిక ఆర్ఎంపి కార్యాలయంలో పేదలకు, లుంగీ, తువ్వాళ్లు ఫౌండేషన్ చైర్మన్ జంగం జోషి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు, కెఎన్.రావు తదితరులు పాల్గొన్నారు. ఆనందపురం మండలం వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాము నాయుడు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పార్టీ సమన్వయకర్త కెకె.రాజు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అల్లు శంకరరావు, కె.అనిల్‌కుమార్ రాజు, సారిపల్లి గోవింద్, ఆళ్ల లీలావతి, వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, కెవిఎన్.శశికళ తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ : విశాఖ కేంద్రకారాగారంలో గాంధీ విగ్రహానికి కేంద్రకారాగారం పర్యవేక్షణాధికారి కిషోర్ కుమార్ పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఖైదీలకు ప్రత్యేకంగా తయారుచేసిన మిఠాయిలను పంచి పెట్టారు. 10వ వార్డు పరిధి రవీంద్రనగర్ వైసిపి కార్యాలయంలో గాంధీ విగ్రహానికి జగ్గుపిల్ల అప్పలరాజు పూల మాల వేశారు. బీజపు పైడిరాజు, ఒమ్మి శ్రీను, చింత శ్రీను, ముద్దాడ కృష్ణ, రజని రెడ్డి పాల్గొన్నారు. 13వ వార్డు వైసిపి కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి కార్పొరేటర్ కెల్ల సునీత, నాయకుడు సత్యనారాయణ పూల మాలలు వేశారు. పాండ్రంకి శ్రీను, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆరిలోవ కాలనీ, వెర్నిదుర్గానగర్‌లో గాంధీ చిత్రపటానికి పిఐ.బాలరాజు పూల మాలలు వేశారు. కన్నేటి సుబ్బారెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

భీమునిపట్నం : ఎండిఒ కార్యాలయం ప్రాంగణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, అధికారులు పూలమాల వేసి నివాళులర్పించారు. గాడు వెంకటప్పడు, కొప్పల ప్రభావతి, కొప్పల రమేష్, జివి రమణ, జీరు వెంకట రెడ్డి పాల్గొన్నారు.

పిఎం.పాలెం : పిఎం.పాలెం ఆర్‌హెచ్ కాలనీలో గాంధీ విగ్రహానికి తెలుగు యువత ఉపాధ్యక్షులు గర్ గురునాథ్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో రెడ్డి సత్యనారాయణ, షేక్ సుభాని, రామకృష్ణ, ఈశ్వరరావు పాల్గొన్నారు.

సింహాచలం: 98వ వార్డు పరిధి గాంధీనగర్‌లో టిడిపి, జనసేన, వైసిపి ఆధ్వర్యాన వేర్వేరుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పంచదార శ్రీనివాసరావు సిరిపురపు సురేష్, పట్నాల ధర్మరాజు, జనసేన నాయకులు ఎం. సూరిబాబు, వైసిపి నాయకులు కొలిసి ఈశ్వరరావు, కర్రి అప్పలస్వామి, లండ వెంకటరమణ పాల్గొన్నారు.

మాధవధార : గాంధీ జయంతి సందర్భంగా మన వూరు మన శుభ్రతలో భాగంగా కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన మాధవస్వామి గుడి ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి తమ్మినేని పద్మజ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నంబళ్ల ఈశ్వరరావు, సనపల హరిబాబు, సనపల శ్రీకాంత్, మూల లక్ష్మణరావు, సనపల వెంకటరావు, కూన వాసు, కూన మణికంఠ, సనపల పటేల్, కొప్పల శ్రావణ్, పేడాడ సూర్య పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : మహాత్మా గాంధీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.మోహన్ కుమార్, ఆర్‌డిఒ షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద పలువురు నాయకులు నివాళులు అర్పించారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడారు.జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. టిడిపి విశాఖ పార్లమెంట్ ఇన్‌ఛార్జి ఎం.శ్రీభరత్, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్, నగర కాంగ్రెస్ నాయకులు వైఎస్ జగన్నాధరావు, జగన్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, పలు సంఘాల నాయకులు వేర్వేరుగా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. పూర్ణా మార్కెట్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు పాల్గొన్నారు. అల్లిపురంలోని గాంధీజీ విగ్రహానికి జనసేన కార్పొరేటర్ కందుల నాగరాజు పూలమాలవేసి నివాళులర్పించారు.

ఎంవిపి.కాలనీ : సిపి కార్యాలయ ఆవరణలో నగర పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

అనకాపల్లి : మహాత్మా గాంధీజీ సూచించిన అహింస, సత్య సాధన, గ్రామ స్వరాజ్యాల కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లో గాంధీజీ, మాజీ ప్రధాని బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ రాజ్, డిఆర్ఒ బి.దయానిధి పాల్గొన్నారు.

అనకాపల్లి ఎస్పీ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ బి విజయభాస్కర్ నివాళులర్పించారు. డైట్ కళాశాలలో చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు, ఎఎంఎఎల్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జయబాబు గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. స్థానిక జీవీఎంసీ ప్రధాన ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు సంఘం, అనకాపల్లి గాంధీ బెల్లం మార్కెట్‌లో అబ్దుల్ కలాం సేవా సంస్థ, కాంగ్రెస్ నాయకులు ఐఆర్ గంగాధర్, బోయిన భానుమూర్తి యాదవ్ ఆధ్వర్యాన గాంధీజీకి నివాళులర్పించారు. స్థానిక వివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్ హాలులో ఎంపీ సత్యవతి, విష్ణుమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాస, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తుమ్మపాల శారద వాలీ డెవలప్మెంట్ సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించారు. లైన్స్ క్లబ్ రీజనల్ కో ఆర్డినేటర్ సుదీర్ ఆధ్వర్యంలో స్థానిక మేటర్నిటీ ఆసుపత్రిలో పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు.

మునగపాక రూరల్ : స్థానిక సహకార సంఘం ఆవరణలో గాంధీ విగ్రహానికి వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పిటిసి స్వామి సత్యనారాయణ, సర్పంచ్ దిమ్మల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : స్థానిక సచివాలయం -2లో గాంధీజీ జయంతి వేడుకలు సందర్భంగా ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోట : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్‌పిపి కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు. చింతలపాలెంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతుని శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దుర్గి నాయుడు పాల్గొన్నారు.

పరవాడ : మండలంలోని గోర్లివాని పాలెం శ్రీసాయి విద్యానికేతన్ స్కూల్‌లో గాంధీ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 25 మంది దాతలు పాల్గొని రక్తదానం చేశారు. వినోద్ బాబు, స్కూల్ కరస్పాండెంట్ రంగారావు, ప్రిన్సిపాల్ ఎస్ నాగభూషణం. ఎస్ ప్రసాద్, పి భాస్కరరావు పాల్గొన్నారు. పరవాడ బిసి కాలనీలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు ఆర్‌ఆర్ నాయుడు గాంధీజీకి నివాళులర్పించారు.

బుచ్చయ్యపేట : మండలంలోని దిబ్బిడి, బుచ్చయ్యపేట, కందిపూడి గ్రామాల్లో గాంధీ విగ్రహాలు, చిత్ర పటాలకు నివాళులర్పించారు.

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది, బంగారు మెట్ట, విజయరామరాజుపేట తదితర గ్రామాల్లో గాంధీజీ విగ్రహాలకు పూలమాల వేసి, అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు.

అచ్యుతాపురం : అచ్యుతాపురం, హరిపాలెం, మార్టూరు, పూడి కాలనీ, మోసయ్యపేట గ్రామాలలో గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పప్పుల చలపతిరావు, సుందరపు విజయ్ కుమార్, దేశం శెట్టి శంకర్రావు, కోన లచ్చన్న నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ సింహాద్రిలో...

పరవాడ : ఎన్టీపీసీ సింహాద్రి సంగమం హాలులో సింహాద్రి ప్రాజెక్టు హెడ్ సంజయ్ కుమార్ సిన్హా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సీజీఎం గోవింద రాజన్, ఇతర జిఎంలు, అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛతా పక్వాడాలో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.

దేవరాపల్లి : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే గాంధీజీకి నిజమైన నివాళి అని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని తారువలో సోమవారం గ్రామస్తులతో కలిసి శ్రమదానం ద్వారా తారువ నుంచి మారేపల్లి వరకు రోడ్డుకు ఇరుపక్కల తుప్పలు తొలగించారు.

అనకాపల్లి : స్థానిక ఎఎంఎఎల్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం కళాశాల ప్రాంగణంలో గాంధీ విగ్రహానికి అధ్యక్షులు బొడ్డేడ అప్పారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గల్లా జయబాబు నివాళులర్పించారు. సామూహిక స్వచ్ఛ పరిరక్షణ ప్రమాణం చేశారు. కళాశాల ప్రాంతంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు పెనుమత్స కష్ణంరాజు, వై.జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో గాంధీ విగ్రహానికి యూత్ గౌరంపేట క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ కేతవరపు భాస్కర్‌రావు, వంకదార శ్రీనివాస్, వెచ్చా సత్యన్నారాయణ, వెచ్చా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో జయరాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అన్నాజీరావు ఆర్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.


నక్కపల్లి: నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గొల్ల బాబురావు మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపమాకలో గ్రామ పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో మహాత్ముని జయంతి వేడుకలు నిర్వహించారు. చిన్న దొడ్డిగల్లు గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జనార్దన్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయ రత్నకుమారి, జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, వైస్ ఎంపీపీలు నానాజీ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మహాత్ముని విగ్రహాన్ని సోమవారం రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సర్పంచ్ జయ రత్నకుమారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, వైస్ ఎంపీపీలు నానాజీ పాల్గొన్నారు.

కోటవురట్ల: మండల కేంద్రంలో టిడిపి నాయకులు జానకి శీను ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు గ్రామాలలోని సచివాలయాల్లో గాంధీజీకి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పి.సూర్యారావు, సూర్య ప్రకాష్, మాజీ సర్పంచ్ సత్యం నాయుడు, మండల టిడిపి యువత అధ్యక్షులు తిరుమలరావు, కసిరెడ్డి ఏసు, సుంకర బాబ్జి, తంగేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోలుగుంట: మండలంలోని కొవ్వూరు గ్రామంలో ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ యర్రంశెట్టి కాంతమ్మ మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

గొలుగొండ: రావణాపల్లి గ్రామ సచివాలయంలో గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొల్లు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కొల్లు సత్యనారాయణ, చీపురుపల్లి వెంకునాయుడు, వార్డు మెంబర్లు జాగరపు రమణ, మడగల సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. గొలుగొండలో సర్పంచ్ కసిపల్లి అప్పారావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ టివి.రమణ, పాల్గొన్నారు. చీడిగుమ్మల గ్రామంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.



నర్సీపట్నంలో


ఉక్కు రక్షణ ఉద్యమంలో కలిసిరండి

- బాపూజీ గ్రామాభ్యుదయ సంఘం గౌరవాధ్యక్షులు జగ్గునాయుడు

ప్రజాశక్తి - ములగాడ : విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమంలో క్రాంతి నగర్ ప్రజలు, యువత భాగస్వాములు కావాలని బాపూజీ గ్రామాభ్యుదయ సంఘం గౌరవాధ్యక్షులు ఎం.జగ్గునాయుడు పిలుపునిచ్చారు. క్రాంతి నగర్ గ్రామ సంఘం ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతి కార్యక్రమం చేపట్టారు. జాతీయ పతాకాన్ని రామ్ లాల్ మిత్ర ఎగరవేశారు. సంఘం నేతలు, గ్రామ ప్రజలు, యువకులు బాపూజీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంఘం గౌరవాధ్యక్షులు ఎం.జగ్గు నాయుడు, సీనియర్ సలహాదారులు ఎన్.శ్రీనివాసరావు, టి.రత్నం, సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.పరదేశి నాయుడు, జి.రమణమూర్తి, కార్యదర్శి ఎస్.వాసు మాట్లాడుతూ గాంధీజీ నిరాడంబరత, అహింస, లక్ష్య సాధన ఎడల నిబద్ధత, స్వాతంత్ర్య సాధనలో దేశ ప్రజలందరినీ ఐక్యంచేసి ఏకతాటిపై నడిపిన తీరు భావితరాలకు ఆదర్శమన్నారు. మతసామరస్యం కోసం, అంటరానితనం, వివక్షతకు వ్యతిరేకంగా బాపూ చేసిన పోరాటం కొనసాగించాల్సిన అవసరం నేడు మరింత పెరిగిందన్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మత భావాలను తమ రాజకీయ అవసరాల కోసం వినియోగించుకునే శక్తులు నేడు కేంద్రంలో అధికారంలో ఉన్నాయని, ప్రజలను మతాలుగా చీల్చి తమ అధికారాన్ని పటిష్టం చేసుకోవడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయని, వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో 60 శాతం మంది యువత ఉన్నారని, వీరి శక్తి సామర్థ్యాలను దేశ అభివృద్ధికి ఉపయోగించుకునే విధంగా కేంద్ర పాలకుల విధానాలు లేవని అన్నారు. నిరుద్యోగం పెరిగిందని, ఉపాధి కోసం తమ కుటుంబాలను విడిచి యువత ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఆధునిక దేవాలయాలుగా భావించి దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రజల నిధులతో ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేశారన్నారు. దీనివల్ల దేశం ఆర్థికంగానూ, పారిశ్రామికంగానూ స్వావలంబన సాధించిందని, కోట్లాది మందికి ఉపాధి కల్పించిందని వివరించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలపై దాడిని తీవ్రతరం చేసిందని, దీనిలో భాగంగానే అశేష త్యాగాలతో సాధించుకున్న వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కార్పొరేట్లకు అమ్మకానికి పెట్టిందని అన్నారు. మూడు సంవత్సరాలుగా దీనికి వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతుంటే 'స్టీల్‌ప్లాంట్‌నే కాదు.. మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటీకరిస్తాం. ఇది మా విధానం' అని మోడీ ప్రభుత్వం ప్రకటించడం దారుణమన్నారు. స్టీల్‌ప్లాంటు వంటి ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మకం జరిగితే యువత ఉపాధికి తీవ్ర నష్టం చేకూరుతుందన్నారు. స్టీల్ ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం జిల్లాలో ఏ పార్టీ, ఏ ప్రజా సంఘం ఉద్యమం చేసినా క్రాంతినగర్ ప్రజలు, యువత భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. దీనిలో భాగంగా ఈ నెల 5న స్టీల్‌ప్లాంట్ ఆర్చ్ కూర్మన్నపాలెం వద్ద సాయంత్రం నాలుగు గంటలకు జరిగే బహిరంగ సభలో గ్రామ ప్రజలు, యువత పార్టీలకతీతంగా అందరూ పాల్గొనాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో గ్రామ సంఘం నాయకులు జి.గంగాధర్, సిహెచ్.రమణ, జి.నరేష్ డి.ప్రేమ్ కుమార్, సత్యనారాయణ, ఎస్.కిషోర్, కె.నాగేశ్వరరావు, హరీష్, అప్పారావు పాల్గొన్నారు.




గాంధీ జయంతిలో పాల్గొన్న జగ్గునాయుడు, బాపూజీ గ్రామాభ్యుదయ సంఘం సభ్యులు



చెక్కు అందజేస్తున్న ఎంఎల్‌ఎ

సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: గొలుగొండ మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పట్నాల లవకుశ ప్రమాదవశాత్తు రెండు సంవత్సరాల క్రితం కరెంట్ షాక్‌తో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి సీఎం సహాయనిధి నుండి ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. లవకుశ కుటుంబ సభ్యులు కుటుంబ ఆర్థిక పరిస్థితులను ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకెళ్లారు. ఎంఎల్‌ఎ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.2 లక్షలను మంజూరు చేశారు. దీనికి సంబంధించిన 2 లక్షల చెక్కును ఆ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గొలుగొండ మండలం పార్టీ నాయకుల సమక్షంలో లవకుశ భార్యకు అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఆర్థిక సహకారం అందించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఉమా శంకర్ గణేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.



ఎంఎల్‌ఎ బాబూరావును సత్కరిస్తున్న సురేష్

ఎమ్మెల్యేను కలిసిన సురేష్

ప్రజాశక్తి-ఎస్.రరాయవరం: పాయకరావుపేట నియోజక వర్గ ఎమ్మెల్యే బాబురావును కొరుప్రోలులో ఆయన నివాసంలో అనకాపల్లి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పాయకరావుపేట నియోజకవర్గ నాలుగు మండలాల్లో యువజన విభాగం అధ్యక్షుల నియామకం పై చర్చించారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ, దళిత యువకుడికి కీలకమైన జిల్లా యువజన విభాగం అధ్యక్ష పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో జగన్ మోహన్ రెడ్డినీ మరోసారి ముఖ్యమంత్రి గా చేసేందుకు యువజన విభాగం పటిష్ఠంగా పని చేయాలని సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాలిసెట్టి సురేష్ బాబురావుకు శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేసి శాలువాతో సత్కరించారు.

జల జీవన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-రోలుగుంట: మండలంలో కొవ్వూరు గ్రామంలో ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ యర్రంశెట్టి కాంతమ్మ ఆధ్వర్యంలో సోమవారం జలజీవన్ మిషన్ పథకంలో ఇంటింటికి కొళాయి అందించే పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ, ప్రతీ ఇంటికి కుళాయి ఏర్పాటు చేయడం కోసం రూ.51లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ట్యాంక్ కెపాసిటీ చాలనందున రూ.26లక్షలతో మరొక ట్యాంక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ రాజారావు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న సర్పంచ్

ఘనంగా ధాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : స్థానిక షాదిఖానాలో ధాన్ ఫౌండేషన్ 27వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఉత్సాహపూరితంగా నిర్వహించారు. గాంధీ జయంతి సందర్భంగా సిఎంఎఫ్‌ఆర్‌ఐ సీనియర్ సైంటిస్ట్ ఎం జోష్ పాల్గొని, మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున ఆవిర్భవించిన ధాన్ ఫౌండేషన్, బాపూజీ ఆశయాలతో నడుస్తూ పేదరిక నిర్మూలనకు కృషి చేస్తోందన్నారు. ధాన్ ఫౌండేషన్ లక్ష్యాలలో, అభివృద్ధిలో తాము భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. ధాన్ ఫౌండేషన్ రీజనల్ కోఆర్డినేటర్ శైలజ మాట్లాడుతూ, గాంధీ ఆశయాలతో మనం పేదరిక నిర్మూలనకు 26ఏళ్లుగా పనిచేస్తున్న ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2300 గ్రూపులు 33 వేల కుటుంబాలు ఉన్నాయన్నారు. పొదుపు, రుణాలు మాత్రమే కాకుండా, జీవనోపాధి, ఆరోగ్య, విద్యా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అందరి సమిష్టి కృషితో 26ఏళ్లలో 5530మందిని, ఈ ఏడాది 1500 మందిని పేదరికం నుంచి బయటపడ్డారన్నారు. ఈ సందర్భంగా పేదరికం నుంచి బయటపడిన వారి వివరాలతో క్యూర్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 'వాటర్ వాచ్' బుక్‌లెట్ విడుదల చేశారు. కార్యక్రమంలో బ్యాంక్ అఫ్ ఇండియా నాగరాజు, మత్స్యశాఖ జెడి విజయ, ఎడి కిరణ్‌కుమార్, జన శిక్షణ సంస్థాన్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, జెఎంఆర్ వరలక్ష్మి సంస్థ సాయికిషోర్, జెసిఐరాధిక, హెన్న, ఫౌండేషన్ వైజాగ్ రీజియన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

మాజీ ఎమ్మెల్యేకు ఘన నివాళి

ప్రజాశక్తి -యస్ రాయవరం: పాయకరావుపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాకర నూకరాజు గత నెల సెప్టెంబర్ 18 న అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం మండలంలో చిన్న గుమ్ములూరులో స్వగృహం నందు పెద్దకర్మ నిర్వహించారు. పాయకరావుపేట ఎమ్మెల్యే బాబూరావు మాజీ ఎమ్మెల్యే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.



తుప్పలు తొలగిస్తున్న గ్రామస్తులు

తుప్పల తొలగింపు

ప్రజాశక్తి-చీడికాడ: మంచాల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు ఆదేశాలతో మంచాల మోడల్ స్కూల్ నుండి చీడికాడ వెళ్లే ఆర్‌అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా తుప్పలు తొలిగించారు. గోతులను పుడ్చి వేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు, విశాఖ డైరీ పశు వైద్య సహాయకులు వంటాకు నరసింహమూర్తి, గ్రామస్థులు నాయుడు, పెద్దింటి అప్పలనాయుడు, నరసింహమూర్తి, తాతం నాయుడు, బాబురావు, జగన్నాధం, వై.డి. నాయుడు, పాటూరి రమణ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

- 90 యూనిట్లు రక్తం సేకరణ

ప్రజాశక్తి-కొత్తకోట: మహాత్మ గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా సోమవారం నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరం విజయవంతమైంది. సుమారు 90 యూనిట్ల వరకు దాతలు రక్త దానం చేశారు. తాసుబెల్లి ఫౌండేషన్, నర్సీపట్నం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కొత్తకోట ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కొత్తకోట సర్కిల్ సిఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ ప్రారంభించారు. కొత్తకోట, రోలుగుంట ఎస్సై విభూషణరావు, నాగ కార్తీక్ లు మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, రక్తదానంతో మరో మనిషి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందన్నారు. రక్తం, అవయువధానాలు చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. అవయువ దానంపై త్వరలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని సంస్థ ప్రతినిధులు పిఎన్ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఎంప్లాయిస్ అసోసి యేషన్, గ్రౌండ్ బాయ్స్, శ్రీ శాంతి ఆటో యూనియన్, ఫ్రెండ్స్ ఫర్ లైఫ్, జై హనుమాన్ సేవా సంఘం, యువ కీర్తి యూత్, స్వామి వివేకానంద యూత్, హెల్పింగ్ హాండ్స్ గ్రూపు సభ్యులు పాల్గొని 90 యూనిట్లు వరకు రక్తదానం చేసారు. రోలుగుంట ఎస్సై నాగ కార్తీక్ రక్తదానం చేశారు.. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ పచిగోళ్ల నారాయణరావు తాసుబెల్లి ఫౌండేషన్ సభ్యులు పరవాడ నరసింహమూర్తి, కియా అధ్యక్షులు పైల సత్యనారాయణ, శ్రీ శాంతి ఆటో యూనియన్ అధ్యక్షులు బుల్లిబాబు, ఉపాధ్యాయులు జి.రాంబాబు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.